RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 47 | శనివారం 13 జూన్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



స్పైనల్ మస్కులర్ అట్రోఫీ టైప్-2తో బాధపడుతున్న బేబీ ఆర్యాంశ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండగా నిలిచారు. చిన్నారికి ఉత్తమ వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆర్యాంశ్ చికిత్స కోసం సీఎంఆర్ఎఫ్ నిధుల నుంచి సహాయం అందిస్తామని చెప్పారు. తెలంగాణకు చెందిన ఏడాది వయసున్న ఆర్యాంశ్ ప్రాణాలను కాపాడేందుకు ఇంజెక్షన్‌కు రూ. 1.5 కోట్లు అవసరం. జూన్ 20లోపు ఇంజెక్షన్ స్లాట్‌ను బుక్ చేసుకోవాలని, జులై నెలాఖరులోగా చికిత్స పూర్తిచేయాలని ఆస్పత్రి యాజమాన్యం తెలిపింది.

### 'ఉత్తమ వైద్యం అందిస్తాం'.. చిన్నారి

# ఆర్యాంశ్‌కు సీఎం రేవంత్ అండ

వార్త 2లో



2 లో..

# మీనాక్షికి దక్కని ఊరట.

### జోక్యం చేసుకోలేమన్న సుప్రీం ధర్మాసనం

రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. తెలంగాణలో నమోదైన ఓ క్రిమినల్ కేసు వివరాలను అఫిడవిట్‌లో వెల్లడించలేదనే కారణంతో ఆమె నామి నేషన్‌ను రద్దుచేసిన ఈసీ నిర్ణయంలో జోక్యం చేసుకునేందుకు అత్యున్నత న్యాయ స్థానం నిరాకరించింది. ఈ మేరకు జస్టిస్ పీకే మిశ్రా, జస్టిస్ ఏఎస్ చందుర్కర్‌లతో కూడిన ధర్మాసనం సదరు పిటిషన్‌ను కొట్టివేసింది. ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్.. ఒకసారి నామినేషన్‌ను తిరస్కరించాక, ఏమైనా అభ్యంతరాలుంటే మళ్లీ ఎన్నికల సంఘాన్నే ఆశ్రయించాల్సిందేనని పేర్కొంది. ప్రస్తుత దశలో తాము నేరుగా జోక్యం చేసుకునే అవకాశం లేదని స్పష్టం చేసింది.





## పొలిటికల్ ఎంట్రీపై లారెన్స్ క్లారిటీ.. ప్రజలు ఓకే అంటేనే..

ప్రముఖ నటుడు, దర్శకుడు రాఘవ లారెన్స్ తన పొలిటికల్ ఎంట్రీపై క్లారిటీ ఇచ్చారు. ప్రజలు ఆమోదిస్తేనే తాను రాజకీయాల్లోకి వస్తానని స్పష్టం చేశారు. ప్రజలు కాదంటే రాజకీయాలకు దూరంగా ఉంటానని అన్నారు. శుక్రవారం తన ఎక్స్ ఖాతాలో రాఘవ లారెన్స్ ఓ వీడియో పోస్టు చేశారు. ఆ వీడియోలో తన రాజకీయ భవిష్యత్తు గురించి వివరించి చెప్పారు.

2

## రాజ్యసభకు ఖర్గే సహా 24 మంది ఎంపీలు ఏకగ్రీవంగా ఎన్నిక



2

రాజ్యసభకు ఈనెల 18న ఎన్నికలు జరగాల్సి ఉండగా దీనికి ముందే పోటీ లేకుండా 24 మంది పెద్దల సభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, బీజేపీ జాతీయ కార్యదర్శి తరుణ్ చుగ్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికైన వారిలో ఉన్నారు. మొత్తం 27 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా వీటిలో 24 స్థానాలకు ఫలితాలు ప్రకటించారు.



2

## సింగరేణి కార్మికులకు గుడ్‌న్యూస్.. త్వరలో యథావిధిగా మెడికల్ బోర్డు

### లాజిస్టిక్ పార్కులు, డ్రై పోర్టుల

## ఏర్పాటుకు ప్రణాళికలు: మంత్రి శ్రీధర్ బాబు



2

గ్లోబల్ లాజిస్టిక్స్ డెస్టినేషన్‌గా తెలంగాణను తీర్చిదిద్దే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆ రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు తెలిపారు. లాజిస్టిక్స్ పాలసీ 2.0 పేరిట మౌలిక వసతుల అభివృద్ధికి ఈ ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నట్లు చెప్పారు. మెగా మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్కులు, డ్రై పోర్టుల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ నోవాటెల్‌లో ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ షిప్పింగ్ అండ్ లాజిస్టిక్స్-2026 పేరిట లాజిస్టిక్స్ రంగంపై అంతర్జాతీయ సదస్సు జరిగింది.



## టీఎంసీలో తిరుగుబాటు.. ఆజాద్-దూబె మధ్య మాటల యుద్ధం

పశ్చిమ బెంగాల్‌లో రాజకీయం మరింత వేడెక్కుతోంది. తృణమూల్ కాంగ్రెస్‌లో నెలకొన్న తిరుగుబాటు రాజకీయ దుమారానికి దారితీసింది. టీఎంసీ ఎంపీ కీర్తి ఆజాద్, బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబె మధ్య.. ఎక్స్ సోషల్ వేదికగా మాటల యుద్ధం సాగింది. టీఎంసీని చీల్చేందుకే ఆపరేషన్ లోటస్ పేరిట ప్రయత్నాలు సాగుతున్నాయని కీర్తి ఆజాద్ ఆరోపించారు.రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన ప్రకాశ్ బారిక్.. నిశికాంత్ దూబె ఇంటి ముందే మీడియాతో మాట్లాడారన్నారు ఆజాద్. పలువురు టీఎంసీ నేతలు కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్‌ను కలవడమూ ఇందులో భాగమని పేర్కొన్నారు.

2

## నియంత పాలనకు రోజులు దగ్గర పడ్డాయి

2

రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి పాలనపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి.హరీశ్ రావు మరోసారి నిప్పులు చెరిగారు. శుక్రవారం కరీంనగర్‌లోని హుజురాబాద్‌లో హరీశ్ రావు మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి నియంత పాలనకు రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు. ఈ సారి కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావని జోస్యం చెప్పారు. తమిళనాడు, ఢిల్లీ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో అక్కడి ప్రభుత్వాలు అధికారం కోల్పోయాయని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి.. జూబ్లీహిల్స్ ప్యాలెస్ చాలదని వంద కోట్ల రూపాయిలతో ఇంకో ప్యాలస్ నిర్మించారని ఆరోపించారు.సీఎం రేవంత్ రెడ్డి ఇంటి సమీపంలో దిగడానికి హెలికాప్టర్ చాలదని ఐదు కోట్ల రూపాయిలతో ఎయిర్ బస్ తెచ్చుకుంటున్నారని మండిపడ్డారు.



### చట్టం అనే ముసుగులో కేంద్రం తీసుకొచ్చిన

## దొంగ దారి ఎస్ఐఆర్: మంత్రి పొంగులేటి



2

భయంకరమైన ఒక భూతమని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభివర్ణించారు. చట్టం అనే ముసుగులో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన దొంగ దారి ఎస్ఐఆర్ అని తెలిపారు. శుక్రవారం ఖమ్మం జిల్లా ఏదులాపురంలో బూత్ లెవల్ ఏజెంట్ల సమావేశంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. అధికారులు ముందు ఓటు మ్యాపింగ్ చేస్తారని పేర్కొన్నారు. గ్రామంలో ఓట్లు తొలగించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలంటూ బూత్ లెవల్ ఏజంట్లకు ఆయన స్పష్టం చేశారు. వివిధ కారణాలతో ఓట్లు తొలగిస్తారని బూత్ లెవల్ ఏజంట్ల ను అప్రమత్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బలంగా ప్రాం తాల్లో ఓటర్ లిస్టు పేరుతో ఓట్లు తొలగిస్తారని ఆందోళన వ్యక్తం చేశారు.



2

### రికార్డు స్థాయిలో మోదీ పాలన..

## దేశాన్ని 'వికసిత్ భారత్'గా మార్చడమే లక్ష్యం: ఎంపీ డీకే అరుణ

2



## మీరు విక్రయించే ఆయుధాలతోనే భారత్‌పై దాడులు.. ఐరోపా దేశలకు జైశంకర్ స్ట్రాంగ్ కౌంటర్

# ‘ఉత్తమ వైద్యం అందిస్తాం’.. చిన్నారి ఆర్యాంశ్‌కు సీఎం రేవంత్ అండ

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

స్పైనల్ మస్కులర్ అట్రోఫీ టైప్–2తో బాధపడుతున్న బేబీ ఆర్యాంశ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండగా నిలిచారు. చిన్నారికి ఉత్తమ వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆర్యాంశ్ చికిత్స కోసం సీఎంఆర్ఎఫ్ నిధుల నుంచి సహాయం అందిస్తామని చెప్పారు. తెలంగాణకు చెందిన ఏడాది వయసున్న ఆర్యాంశ్ ప్రాణాలను కాపాడేందుకు ఇంజెక్షన్‌కు రూ. 1.5 కోట్లు అవసరం. జూన్ 20లోపు ఇంజెక్షన్ స్లాట్‌ను బుక్ చేసుకోవాలని, జులై నెలాఖరులోగా చికిత్స పూర్తిచేయాలని ఆస్పత్రి యాజమాన్యం తెలిపింది. దీంతో ప్రజల సహకారంతో ఇప్పటివరకు రూ. 75 లక్షలను తల్లిదండ్రులు సేకరించారు. మరో రూ. 75 లక్షలు కావాల్సి ఉండగా.. ఆ నిధుల సమీకరణకు ప్రభుత్వ సాయంపై ఆశలు పెట్టుకున్నారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితి, కావాల్సిన నిధులపై యూట్యూబర్ ఆదిరెడ్డి సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆదిరెడ్డి పోస్ట్‌కు సీఎం వెంటనే స్పందించారు. ‘చిన్నారికి ఉత్తమ చికిత్స అందేలా చేస్తాం. సీఎంఆర్ఎఫ్ అధికారులు.. ఆ చిన్నారి తల్లిదండ్రులను సంప్రదిస్తారు. ఆర్యాంశ్ పూర్తిగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా’ అని ఎక్స్‌లో రేవంత్ పోస్ట్ చేశారు. సీఎం ఆదేశాలతో సీఎంఆర్ఎఫ్ అధికారులు తక్షణమే చిన్నారి ఆర్యాంశ్ తల్లిదండ్రులను సంప్రదించనున్నారు.

# పొలిటికల్ ఎంట్రీపై లారెన్స్ క్లారిటీ.. ప్రజలు ఓకే అంటేనే..

చెన్నై, అన్వేషనేత్రం ప్రతినిధి

ప్రముఖ నటుడు, దర్శకుడు రాఘవ లారెన్స్ తన పొలిటికల్ ఎంట్రీపై క్లారిటీ ఇచ్చారు. ప్రజలు ఆమోదిస్తేనే తాను రాజకీయాల్లోకి వస్తానని స్పష్టం చేశారు. ప్రజలు కాదంటే రాజకీయాలకు దూరంగా ఉంటానని అన్నారు. శుక్రవారం తన ఎక్స్ ఖాతాలో రాఘవ లారెన్స్ ఓ వీడియో పోస్టు చేశారు. ఆ వీడియోలో తన రాజకీయ భవిష్యత్తు గురించి వివరించి చెప్పారు. తుది నిర్ణయాన్ని ప్రజలకే వదిలేశారు. పొలిటికల్ ఎంట్రీపై త్వరలో ప్రకటన చేస్తానని చెప్పారు. లారెన్స్ తన పోస్టులో.. ‘ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా.. మీ బాధ్యతను నిజాయతీగా నిర్వర్తించండి. ఈ వీడియో చూసిన తర్వాత, దయచేసి మీ సలహాలను, మార్గదర్శకత్వాన్ని కామెంట్స్ రూపంలో పంచుకోండి. మీరు ‘వద్దు’ అని చెబితే.. నేను రాజకీయాల్లోకి రాను. సమాజానికి నా నిస్వార్థ సేవను ఇలాగే కొనసాగిస్తాను. కానీ మీరు ‘అవును’ అని చెబితే.. మీ అందరి ఆశీస్సులతో ఈ రాజకీయ ప్రయాణాన్ని ఎప్పుడు, ఎవరితో కలిసి ప్రారంభించాలో నిర్ణయించుకుంటాను’ అని పేర్కొన్నారు.

# టీఎంసీలో తిరుగుబాటు.. ఆజాద్-దూబె మధ్య మాటల యుద్ధం

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

పశ్చిమ బెంగాల్‌లో రాజకీయం మరింత వేడెక్కుతోంది. తృణమూల్ కాంగ్రెస్‌లో నెలకొన్న తిరుగుబాటు రాజకీయ దుమారానికి దారితీసింది. టీఎంసీ ఎంపీ కీర్తి ఆజాద్, బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబె మధ్య.. ఎక్స్ సోషల్ వేదికగా మాటల యుద్ధం సాగింది. టీఎంసీని చీల్చేందుకే ఆపరేషన్ లోటస్ పేరిట ప్రయత్నాలు సాగుతున్నాయని కీర్తి ఆజాద్ ఆరోపించారు. రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన ప్రకాశ్ బారిక్.. నిశికాంత్ దూబె ఇంటి ముందే మీడియాతో మాట్లాడారన్నారు ఆజాద్. పలువురు టీఎంసీ నేతలు కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్‌ను కలవడమూ ఇందులో భాగమని పేర్కొన్నారు. కానీ పార్టీని బలహీనపరిచే ఈ కుట్రలన్నీ విఫలమయ్యాయని ఆయన చెప్పుకొచ్చారు. తననూ తిరుగుబాటులో చేరాలని పలువురు బీజేపీ ఎంపీలు, ఆ పార్టీ నేతలు సంప్రదించారని ఆరోపించిన ఆయన.. భద్రతా సిబ్బందిని తగ్గించి ఒత్తిడి తెస్తున్నప్పటికీ తాను లొంగనని స్పష్టం చేశారు. ఆజాద్ వ్యాఖ్యలపై నిశికాంత్ దూబె స్పందిస్తూ.. తన నివాసం ముందు ఎవరైనా మీడియా సమావేశం నిర్వహించుకోవచ్చన్నారు. ఆజాద్‌తో దశాబ్దకాలం పాటు బీజేపీలో కలిసి పనిచేశానని, ఆయన తండ్రి తనకు సంరక్షకుడిలాంటి వారని ఆయన గుర్తుచేసుకున్నారు. ఆయన స్వగ్రామం తన లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోనే ఉందని కూడా పేర్కొన్నారు. దూబె మాటలపై మరోసారి స్పందించిన కీర్తి ఆజాద్.. తమ మధ్య వ్యక్తిగత విభేదాలేవీ లేవని స్పష్టం చేశారు. రాజకీయ శత్రుత్వం ఎంతున్నా దాన్ని వ్యక్తిగత అంశాలకు ఆపాదించకూడదని ఆయన హితవు పలికారు. ఆపరేషన్ లోటస్ విషయాన్నే తాను ప్రస్తావించానని, దీనికి ప్రత్యేక ఆధారాలేం అక్కర్లేదన్న ఆయన.. పార్లమెంట్‌లో దూబెను కలుస్తానని చెప్పారు.

# రాజ్యసభకు ఖర్గే సహా 24 మంది ఎంపీలు ఏకగ్రీవంగా ఎన్నిక

న్యూఢిల్లీ: అన్వేషనేత్రం ప్రతినిధి

రాజ్యసభకు ఈనెల 18న ఎన్నికలు జరగాల్సి ఉండగా దీనికి ముందే పోటీ లేకుండా 24 మంది పెద్దల సభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, బీజేపీ జాతీయ కార్యదర్శి తరుణ్ చుగ్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికైన వారిలో ఉన్నారు. మొత్తం 27 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా వీటిలో 24 స్థానాలకు ఫలితాలు ప్రకటించారు. గెలుపొందిన అభ్యర్థులకు విన్నింగ్ సర్టిఫికెట్లను రిటర్నింగ్ అధికారులు అందజేశారు. రాజ్యసభలో ఎన్డీయే సంఖ్యాబలం 16 కాగా, తాజాగా మరో ముగ్గురు గెలవడంతో ఆ బలం 19కి చేరింది. కాంగ్రెస్ 5 సీట్లు గెలుచుకోగా, నాలుగు సీట్లు ఇంతకు ముందే ఆ పార్టీకి ఉన్నాయి. దీంతో రాజ్యసభలో కాంగ్రెస్‌కు ఒక సీటు మాత్రమే పెరిగింది. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో 3 సీట్లు కోల్పోయింది. ఒడిశా మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ సారథ్యంలోని బిజూ జనతాదళ్ సైతం తన సీట్లు బీజేపీకి కోల్పోయింది. బీజేపీ అభ్యర్థి దేబాశిష్ సమంతరాయ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సమంతరాయ్ మే 26న బీజేడీ రాజ్యసభ పదవి వదిలి బీజేపీలో చేరారు. తిరిగి బీజేపీ నుంచి రాజ్యసభ ఎంపీగా ఎన్నికయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే నాలుగు సీట్లు గెలుచుకోగా, గుజరాత్‌లోని నాలుగు సీట్లను కూడా ఎన్డీయే ఎగరేసుకుపోయింది. అయితే కర్ణాటకలో కాంగ్రెస్ 3 సీట్లు గెలుచుకోగా, బీజేపీ ఒక సీటు దక్కించుకుంది. మధ్యప్రదేశ్‌లోని మొత్తం 3 సీట్లు, రాజస్థాన్‌లోని 3 సీట్లలో రెండు సీట్లు బీజేపీ గెలుచుకుంది. అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్‌లోని ఒక్కో స్థానాన్ని బీజేపీ దక్కించుకుంది. మేఘాలయలో ఎన్డీయే భాగస్వామి అయిన ఎన్‌పీపీ అక్కడి ఏకైక స్థానాన్ని గెలుచుకుంది. మహారాష్ట్ర, ఒడిశాలోనూ ఒక్కోసీటును ఎన్డీయే దక్కించుకోగా, తమిళనాడులోని ఏకైక స్థానాన్ని కాంగ్రెస్ గెలుచుకుంది.



# మీనాక్షికి దక్కని ఊరట..

## జోక్యం చేసుకోలేమన్న సుప్రీం ధర్మాసనం

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి



రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. తెలంగాణలో నమోదైన ఓ క్రిమినల్ కేసు వివరాలను అఫిడవిట్‌లో వెల్లడించలేదనే కారణంతో ఆమె నామినేషన్‌ను రద్దుచేసిన ఈసీ నిర్ణయంలో జోక్యం చేసుకునేందుకు అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. ఈ మేరకు జస్టిస్ పీకే మిశ్రా, జస్టిస్ ఏఎస్ చందుర్కర్‌లతో కూడిన ధర్మాసనం సదరు పిటిషన్‌ను కొట్టివేసింది. ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్.. ఒకసారి నామినేషన్‌ను తిరస్కరించాక, ఏమైనా అభ్యంతరాలుంటే మళ్లీ ఎన్నికల సంఘాన్నే ఆశ్రయించాల్సిందేనని పేర్కొంది. ప్రస్తుత దశలో తాము నేరుగా జోక్యం చేసుకునే అవకాశం లేదని స్పష్టం చేసింది. పిటిషనర్ మీనాక్షి తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింగ్వీ వాదనలు వినిపిస్తూ.. కనీసం రెండేళ్ల శిక్ష విధించే అవకాశమున్న కేసులనే అభ్యర్థులు తప్పనిసరిగా వెల్లడించాల్సి ఉంటుందన్నారు. ప్రస్తుత కేసులో సమన్లు మాత్రమే జారీ అయ్యాయని ధర్మాసనానికి వివరించారు. అయినప్పటికీ రిటర్నింగ్ అధికారి తప్పుగా ధ్రువీకరిస్తూ.. నామినేషన్‌ను తిరస్కరించారని వాదించారు. దీనిపై స్పందిస్తూ, నామినేషన్ తిరస్కరణ విషయంలో తాము జోక్యం చేసుకోలేమన్న ధర్మాసనం.. గతంలో అలాంటి తీర్పులేమైనా ఉంటే న్యాయస్థానం దృష్టికి తీసుకురావాలని సూచించింది. అయితే.. అందుబాటులో ఉన్న డాక్యుమెంట్లను పరిశీలించిన అనంతరం మీనాక్షి సమర్పించిన ఫారం–26 అఫిడవిట్‌లో తెలంగాణ కేసు వివరాలు పొందుపరచలేదని రిటర్నింగ్ అధికారి అర్వింద్ శర్మ పేర్కొన్నారు. ఈ అంశంపై బీజేపీ అభ్యర్థి మహేశ్ కేవత్ ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఇదిలా ఉండగా.. మీనాక్షి నామినేషన్ తిరస్కరణకు గురైన అంశాన్ని మధ్యప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు జితూ పట్వారీ తీవ్రంగా ఖండించారు.

# లాజిస్టిక్ పార్కులు, డ్రై పోర్టుల ఏర్పాటుకు ప్రణాళికలు: మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

గ్లోబల్ లాజిస్టిక్స్ డెస్టినేషన్‌గా తెలంగాణను తీర్చిదిద్దే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆ రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు తెలిపారు. లాజిస్టిక్స్ పాలసీ 2.0 పేరిట మౌలిక వసతుల అభివృద్ధికి ఈ ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నట్లు చెప్పారు. మెగా మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్కులు, డ్రై పోర్టుల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ నోవాటెల్‌లో ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ షిప్పింగ్ అండ్ లాజిస్టిక్స్–2026 పేరిట లాజిస్టిక్స్ రంగంపై అంతర్జాతీయ సదస్సు జరిగింది. ఎఫ్‌టీసీసీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సుకు తెలంగాణ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సదస్సు వేదికగా లాజిస్టిక్స్ రంగ భవిష్యత్ అవకాశాలపై చర్చ జరిగింది. బాండెడ్ వేర్ హౌసింగ్ లాజిస్టిక్ పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. తెలంగాణ రైజింగ్–2047 విజన్‌లో లాజిస్టిక్స్ కీలక రంగమని స్పష్టం చేశారు. రాష్ట్రానికి సముద్ర తీరం లేకపోవడాన్ని డిజైన్ అడ్వాంటేజ్‌గా తెలంగాణ మార్చుకుంటుందన్నారు. ఏఐ సైబర్ సెక్యూరిటీ మెషీన్ లెర్నింగ్ వినియోగానికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు. లాజిస్టిక్స్ రంగానికి అవసరమైన నైపుణ్యాలు ఉన్న మానవ వనరుల తయారీపై దృష్టి సారించినట్లు మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. ఈ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలంటూ ఈ సందర్భంగా పారిశ్రామికవేత్తలకు మంత్రి శ్రీధర్‌బాబు పిలుపుఇచ్చారు. అలా ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు అన్ని విధాలా సహకారం అందిస్తామని తమ ప్రభుత్వం హామీ ఇస్తుందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

# చట్టం అనే ముసుగులో కేంద్రం తీసుకొచ్చిన దొంగ దారి ఎస్ఐఆర్: మంత్రి పొంగులేటి

ఖమ్మం, అన్వేషనేత్రం ప్రతినిధి

భయంకరమైన ఒక భూతమని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభివర్ణించారు. చట్టం అనే ముసుగులో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన దొంగ దారి ఎస్ఐఆర్ అని తెలిపారు. శుక్రవారం ఖమ్మం జిల్లా ఏదులాపురంలో బూత్ లెవల్ ఏజెంట్ల సమావేశంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. అధికారులు ముందు ఓటు మ్యాపింగ్ చేస్తారని పేర్కొన్నారు. గ్రామంలో ఓట్లు తొలగించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలంటూ బూత్ లెవల్ ఏజంట్లకు ఆయన స్పష్టం చేశారు. వివిధ కారణాలతో ఓట్లు తొలగిస్తారని బూత్ లెవల్ ఏజంట్లను అప్రమత్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బలంగా ప్రాంతాల్లో ఓటర్ లిస్టు పేరుతో ఓట్లు తొలగిస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్ఐఆర్ ద్వారా రెండు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలను కేంద్రం ఓడించిందని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. ఓట్ల తొలగింపును తిప్పి కొట్టాల్సిన బాధ్యత బీఎల్ఏలదేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఉన్న అభిమానం కాపాడుకుంటే చాలన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ లబ్ధి పొందాలని చూస్తే.. దానిని తిప్పి కొట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెల్పిపారు. రాజ్యసభ అభ్యర్థిగా మీనాక్షి నటరాజన్‌కు టికెట్ ఇస్తే బీజేపీ గెలవదని తెలిసి కూడా ఆ పార్టీ అభ్యర్థిని పెట్టిందని చెప్పారు. తెలంగాణాలో ఎఫ్ఐఆర్ ఉందని అన్యాయంగా మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరించారని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. ఇంతకు ముందు ఓట్లు దొంగిలించారని.. ఇప్పుడు సీట్లు దొంగిలించారని బీజేపీ తీరును ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు. సీబీఐ, ఈడీ పేరుతో గెలిచిన వారిని.. వారి వైపు తిప్పుకునేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ చూస్తుందని మండిపడ్డారు. ఇలాంటి సమయంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి మనమందరం అండగా ఉండాలని పార్టీ శ్రేణులకు మంత్రి పొంగులేటి పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం కుట్రలను తిప్పి కొట్టాల్సిన బాధ్యత కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ సైనికుడిలా కష్టపడి ఓటు పోగొట్టకుండా జాగ్రత్త పడాలని బీఎల్ఏలకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు.

# నియంత పాలనకు రోజులు దగ్గర పడ్డాయి: హరీశ్ రావు

కరీంనగర్, అన్వేషనేత్రం ప్రతినిధి

రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి పాలనపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి.హరీశ్ రావు మరోసారి నిప్పులు చెరిగారు. శుక్రవారం కరీంనగర్‌లోని హుజురాబాద్‌లో హరీశ్ రావు మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి నియంత పాలనకు రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు. ఈ సారి కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావని జోస్యం చెప్పారు. తమిళనాడు, ఢిల్లీ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో అక్కడి ప్రభుత్వాలు అధికారం కోల్పోయాయని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి.. జూబ్లీహిల్స్ ప్యాలెస్ చాలదని వంద కోట్ల రూపాయిలతో ఇంకో ప్యాలస్ నిర్మించారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇంటి సమీపంలో దిగడానికి హెలికాప్టర్ చాలదని ఐదు కోట్ల రూపాయిలతో ఎయిర్ బస్ తెచ్చుకుంటున్నారని మండిపడ్డారు. ఫుట్ బాల్ సోకుల కోసం మెస్సీకి రూ. 100 కోట్లు ఖర్చు పెట్టారని ఆరోపించారు. అందాల పోటీల కోసం మరో రూ. 100 కోట్లు ఖర్చు చేశారన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగితే ఇక్కడి నుంచి అక్కడికి మూటలు పంపటానికి నగదు ఉంటుందని ఆరోపించారు. కానీ విద్యార్థులు, రైతులకు ఇవ్వటానికి మాత్రం డబ్బులు ఉండవా? అంటూ సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్ రావు చురకలంటించారు.

# సింగరేణి కార్మికులకు గుడ్‌న్యూస్.. త్వరలో యథావిధిగా మెడికల్ బోర్డు

హైదరాబాద్,

సింగరేణి కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. త్వరలోనే సింగరేణి మెడికల్ బోర్డును యథావిధిగా ప్రారంభించనున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. మెడికల్ బోర్డును పారదర్శకంగా, వివాదరహితంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మెడికల్ బోర్డులో అక్రమాలు, మధ్యవర్తిత్వానికి తావులేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అర్హులైన ఉద్యోగుల వారసులకు కారుణ్య నియామకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రేపు(శనివారం) మంచిర్యాలలో 335 మంది వారసులకు ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. సింగరేణిలో మారుపేర్ల సమస్య పరిష్కారానికి న్యాయ నిపుణుల సలహాలతో ముందుకు సాగుతున్నామని భట్టి చెప్పారు. ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత సింగరేణిలో మొత్తం 2,657 ఉద్యోగాలను భర్తీ చేసినట్లు తెలిపారు. ఇందులో 2,102 కారుణ్య నియామకాలు, 555 ప్రత్యక్ష ఉద్యోగాల భర్తీ చేశామన్నారు. కారుణ్య నియామకాల కోసం వయోపరిమితిని 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచినట్లు వెల్లడించారు. 40 వేల మంది సింగరేణి ఉద్యోగులకు రూ. 1.25 కోట్ల ప్రమాద బీమా సదుపాయం కల్పించినట్లు తెలిపారు. ఉద్యోగుల కోసం రూ. 10 లక్షల ఉచిత సహజ మరణ బీమా అమలు చేస్తున్నామని వెల్లడించారు. కాంట్రాక్టు కార్మికులకు రూ. 40 లక్షల ప్రమాద బీమాతో పాటు బోనస్ చెల్లిస్తున్నామని డిప్యూటీ సీఎం చెప్పారు. గత రెండేళ్లలో సింగరేణి కార్మికులకు రూ. 1,500 కోట్ల లాభాల వాటాను పంపిణీ చేసినట్లు తెలిపారు. సింగరేణి ఆస్పత్రులను ఆధునికీకరిస్తున్నామని, గోదావరిఖనిలో అత్యాధునిక క్యాథ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కొత్త బొగ్గు బ్లాకులను సాధించి మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

# రికార్డు స్థాయిలో మోదీ పాలన.. దేశాన్ని ‘వికసిత్ భారత్’గా మార్చడమే లక్ష్యం: ఎంపీ డీకే అరుణ

మహబూబ్‌నగర్, అన్వేషనేత్రం ప్రతినిధి

2047 నాటికి భారతదేశాన్ని ‘వికసిత్ భారత్’గా నిలపాలనే సుదూర లక్ష్యంతో ప్రధాని మోదీ ముందుకు సాగుతున్నారని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశం చారిత్రాత్మక మైలురాళ్లను అధిగమిస్తూ, రికార్డు స్థాయి పాలనతో ముందుకు సాగుతోందని డీకే అరుణ కొనియాడారు. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే రెండు కళ్లుగా భావించి ప్రధాని మోదీ నిరంతరం శ్రమిస్తున్నారని, ఆయన తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాల వల్లే నేడు భారతదేశం ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని ఆమె స్పష్టం చేశారు. కేవలం ఆర్థిక రంగాన్నే కాకుండా, దేశ రక్షణకు పెద్దపీట వేస్తూ ఉగ్రవాదుల పట్ల కేంద్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోందని డీకే అరుణ పేర్కొన్నారు. ప్రధాని మోదీ హయాంలో అమలువుతున్న విప్లవాత్మక సంక్షేమ పథకాలు, చారిత్రాత్మక నిర్ణయాలను ఆమె ఈ సందర్భంగా ప్రస్తావించారు. స్వచ్ఛ భారత్, జన్ ధన్ యోజన, జీఎస్టీ అమలు, త్రిపుల్ తలాక్ రద్దు, ఆర్టికల్ 370 రద్దు వంటి సాహసోపేత నిర్ణయాలతో దేశ ముఖచిత్రమే మారిపోయిందన్నారు. మహిళా సాధికారతకు కేంద్రం కట్టుబడి ఉందన్న ఆమె.. 2030 నాటికి దేశంలో 3 కోట్ల మంది మహిళలను ‘లఖ్‌పతి, కరోడ్‌పతి దీదీలు’గా మార్చడమే లక్ష్యంగా ప్రధాని విజన్‌తో పనిచేస్తున్నారని తెలిపారు. పీఎం కిసాన్, సుకన్య సమృద్ధి వంటి పథకాలు ప్రజల్లో ఎంతో భరోసానిచ్చాయని, ముఖ్యంగా రైతులకు ఎరువుల రూపంలో ఎకరానికి రూ. 20 వేల నుంచి రూ. 24 వేల వరకు భారీ రాయితీ అందుతోందని ఆమె వివరించారు.

# మీరు విక్రయించే ఆయుధాలతోనే భారత్‌పై దాడులు.. ఐరోపా దేశలకు జైశంకర్ స్ట్రాంగ్ కౌంటర్

ఫిన్లాండ్: ఇంధన కొనుగోళ్ల కోసం రష్యాను భారత్ ఎంచుకోవడాన్ని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ (రా జీుఖఅంష్టుఖఅఝఖతీ) సమర్థించారు. రష్యా విషయంలో భారత్ అనుసరిస్తున్న వైఖరిపై ఐరోపా దేశాలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టారు. తమను ప్రశ్నిస్తున్న దేశాలే భారత ప్రత్యర్థులకు ఆయుధాలు అమ్ముతున్నాయని, ఆ ఆయుధాలతోనే భారత్‌పై దాడులు జరుగుతున్నాయని అన్నారు. తమను ప్రశ్నిస్తున్న దేశాలు ద్వంద్వ వైఖరి విడనాలని అన్నారు. ఫిన్లాండ్‌లో జరిగిన చర్చా కార్యక్రమంలో ఇంధనం కొనుగోలకు రష్యా విషయంలో భారత్ అనుసరిస్తున్న విధానంపై మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్‌తో యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఆ దేశ చమురుపై భారత్ ఆధారపడుతోందన్న ప్రశ్నకు ఆయన సూటిగా సమాధానమిచ్చారు. జాతీయ ప్రయోజనాలు, ఇంధన భద్రత, ఆర్థిక అంశాల ఆధారంగా భారత ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు ఉంటాయని అన్నారు.



నకిరేకల్ నియోజకవర్గం :-
కేతపల్లి మండల కేంద్రానికి చెందిన బయ్య వెంకటేశ్వర్లు గారి కుమార్తె - కుమారుడి నూతన పట్టువస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను దీవించిన., ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు..

## జనపనార సాగు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంగారు







నకిరేకల్: నకిరేకల్ పట్టణంలోని వినాయక బంకెట్ హాల్‌లో నిర్వహించిన జనపనార పంట సాగుపై అవగాహన కార్యక్రమం, విత్తనాల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఒ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ రైతులు పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని సూచించారు. ప్రభుత్వం రైతులకు లాభసాటి పంటల వైపు దృష్టి సారిస్తూ ప్రోత్సాహం అందిస్తోందన్నారు. అన్యధా ఫ్రూట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ జనపనార విత్తనాలను అందజేయడమే కాకుండా రైతులు పండించిన పంటను కొనుగోలు చేస్తుందని తెలిపారు. రసాయన ఎరువుల అధిక వినియోగం వల్ల భూమి సారవంతం తగ్గుతోందని, సేంద్రీయ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. పంట మార్పిడి ద్వారా రైతులకు అధిక లాభాలు వస్తాయని, ప్రతి భూమి స్వభావానికి అనుగుణంగా సరైన పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు.



**నకిరేకల్....**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి గారి జన్మదినం సందర్భంగా శాలువతో సత్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన.,
ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు



## నకిరేకల్‌లో రూ.45.25 లక్షల జవీ=ఖీ చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే వేముల వీరేశంగారు

నకిరేకల్: నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి జవీ=ఖీ ద్వారా







మంజూరైన రూ. 45,25,150 విలువైన 138 చెక్కులను ప్రభుత్వ విప్ ఒ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ పేద కుటుంబాలు అనారోగ్యంతో బాధపడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు పెట్టుకున్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా ముగిసిందని, రామన్నపేట మండలంలో మరో మూడు రోజుల్లో పూర్తవుతుందని చెప్పారు. ఈ ఏడాది రైతులు రికార్డు స్థాయిలో పంట పండించారని, గతంలో ఎన్నడూ లేని విధంగా దిగుబడులు వచ్చాయని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు అయిన మూడు రోజుల్లోపు రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదే అని అన్నారు. కాళేశ్వరం లేకుండానే ఇన్ని పంటలు పండాయంటే, గతంలో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారానే పంటల దిగుబడి పెరిగిందనేది అబద్ధమని రుజువైందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. మరింత మంది పేద ప్రజలకు త్వరలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి వారి సొంతింటి కలను నెరవేర్చుతామని హామీ ఇచ్చారు. జవీ=ఖీ చెక్కులు అందుకున్న ప్రతి లబ్ధిదారుడికీ ఎమ్మెల్యే గారు శుభాకాంక్షలు తెలిపారు.



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ దళిత విభాగం చైర్మన్, మానకొండూరు శాసనసభ్యులు, గౌరవనీయులు శ్రీ కవంపల్లి సత్యనారాయణ గారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి హెచ్.ఆర్. మోహన్ పాల్గొని రక్తదానం చేశారు.
ఈ సందర్భంగా హెచ్.ఆర్. మోహన్ మాట్లాడుతూ, రక్తదానం మహాదానం అని, ఒకరి రక్తదానం మరొకరి ప్రాణాలను కాపాడగలదని అన్నారు. సమాజ సేవకు అంకితభావంతో పనిచేస్తున్న శ్రీ కవంపల్లి సత్యనారాయణ గారి జన్మదినాన్ని సేవా కార్యక్రమాల ద్వారా నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.
రక్తదాన శిబిరంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, దళిత విభాగం ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.
-- హెచ్.ఆర్. మోహన్
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి
దళిత విభాగం.

















RNI.No. TELTEL/2010/32434
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# ఇది జాగరూక తెలంగాణ!





ఇంగువ కట్టిన గుడ్డ ఎంత ఉతికినా వాసన పోనట్లు అనే సామెత లాగనే తెలంగాణ పరిస్థితి ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి విడిపోయి ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ అవతరించి పుష్కర కాలం దాటింది. హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా పదేళ్ల గడువు ముగిసి కూడా రెండేళ్లు అయింది. అయినా తెలంగాణ అస్తిత్వం, ఆత్మగౌరవం, యాస, భాష, సంస్కృతిపై ఆధిపత్య అహంకారపూరిత ధోరణి చూపడం ఏమాత్రం తగ్గడం లేదు. రాజకీయాలకు అతీతంగా తెలంగాణ ప్రజల త్యాగాలు, ఉద్యమాలతో స్వరాష్ట్రం సిద్ధించింది. అయినా.. ఈ ప్రాంత అస్తిత్వాన్ని తక్కువ చేసి చూసే అధికార పెత్తనపు ప్రభావం సందర్భానుసారంగా చూస్తూనే ఉన్నాం. దేశచరిత్రలో తెలంగాణ ప్రాంతానికి విశిష్టమైన స్థానం ఉంది. దక్షిణ, ఉత్తర భారత ప్రాంతాలను అనుసంధానించే భౌగోళిక ప్రాంతమిది. ఇరుప్రాంతాల రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక పరిణామాలకు కేంద్రబిందువుగా తెలంగాణ నిలుస్తుంది. విభిన్న సంస్కృతులు, భాషలు, సంప్రదాయాల సమ్మేళనంగా ఎదిగిన తెలంగాణ దేశ చరిత్రలోనే తనకంటూ ఒక ప్రత్యేక చరిత్రను సృష్టించుకుంది. నాటి కాకతీయులు, కుతుబ్ షాహీలు, అసఫ్ జాహీల నుంచి హైదరాబాద్ రాష్ట్రం దాకా.. అటు నుంచి ఉమ్మడి రాష్ట్రంలో 12 ఏళ్ల కిందటి పాలన దాకా, ఇది పోరాటాల గడ్డగానే ఎదిరించి నిలిచింది. సమ్మక్క–సారలమ్మ, సర్దార్ సర్వాయి పాపన్న, రాంజీ గోండు, కొమరం భీం, దొడ్డి కొమురయ్య, శ్రీకాంతాచారి వంటి ధీరులెందరో పుట్టిన గడ్డపై ఆత్మగౌరవ అస్తిత్వ నినాదాలకు త్యాగధనులై నిలిచారు. మొత్తంగా చూస్తే.. తల తెగిపడ్డా తలవంచని నైజం తెలంగాణది.! ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత రాష్ట్రాభివృద్ధిని ఆకాంక్షించే ఆలోచనాత్మక ఆత్మగౌరవ చైతన్యంగా మార్పు చెందింది. తద్వారా సాంస్కృతికంగా తెలంగాణ అస్తిత్వం, భాష, యాస, సంప్రదాయాలు మరింత బలపడ్డాయని చెప్పొచ్చు. దేశంలోని అనేక ప్రాంతీయ ఉద్యమాలు భాష, కులం లేదా వలసదారుల వ్యతిరేకత వంటి అంశాల చుట్టే తిరిగాయి. ీూశ్రీంశీ =ఖుఃు – విశ్వగురు నరేంద్ర మోడీ కానీ, తెలంగాణ సెంటిమెంట్ ప్రధానంగా ఆత్మగౌరవం, చారిత్రక హక్కులు, వనరుల సమాన పంపిణీ, ప్రాంతీయ అస్తిత్వంపైనే ఆధారపడి నడిచింది. దేశంలో ఎన్నో ప్రాంతీయ ఉద్యమాలు జరిగినప్పటికీ తెలంగాణ ఉద్యమం వాటన్నింటికంటే భిన్నమైనది. హైదరాబాద్ ప్రత్యేక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో విలీనం కావడం, అనంతరం ప్రజల ఆకాంక్షలు, ఉద్యమాలు, త్యాగాల ఫలితంగా తిరిగి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించడం దేశ రాజకీయ చరిత్రలో అరుదైన పరిణామ ఘట్టాలుగా పేర్కొనవచ్చు. దేశంలోని కొన్ని ప్రాంతీయ ఉద్యమాలు సాయుధ పోరాటాలు లేదా తీవ్రవాద మార్గాలను ఆశ్రయించిన సందర్భాలు ఉండగా.. తెలంగాణ ఉద్యమం మాత్రం ఆరు దశాబ్దాల పాటు ప్రజాస్వామ్యబద్ధమైన పంథాలోనే కొనసాగింది. ప్రజల నిరసనలు, సాంస్కృతిక ఉద్యమాలు, రాజకీయ చర్చలు, రాజ్యాంగబద్ధమైన ప్రక్రియల ద్వారా రాష్ట్ర సాధన లక్ష్యాన్ని చేరుకోవడం ద్వారా చరిత్రలో తెలంగాణ ఉద్యమం ప్రత్యేకంగా నిలిచిపోయింది. తెలంగాణ యాస, భాష, సంస్కృతి, ఆహార్యాన్ని అవమానించే, బాలల భవితకు బంగారు బాటలు వేద్దాం ీూఎజవతీఅంవఎవత్ విమర్శనాత్మక దృష్టితో చూస్తారు. వారు సామాన్యులైనా, ఉన్నతులైనా సరే.. ఈ విషయంలో తెలంగాణ సమాజం ఒకే విధమైన పరిణతిని చూపుతుంది. రాష్ట్ర ఏర్పాటు తర్వాత రాజకీయంగా చేసిన వ్యాఖ్యలు తీవ్ర ఆగ్రహావేశాలను రేకెత్తించాయి; ఇప్పటికీ ఆ వేడి చల్లారలేదు. ఇందుకు ఉదాహరణగా చూస్తే.. రాష్ట్ర విభజన తొలినాళ్లలోనే ప్రధాని మోడీ తల్లిని చంపి బిడ్డను బతికించారు అని పార్లమెంట్ సాక్షిగా చేసిన వ్యాఖ్యలను తెలంగాణ సమాజం రాజకీయాలకు అతీతంగా ముక్తకంఠంతో తీవ్రంగా వ్యతిరేకించింది, ఆందోళనలకు పూనుకుంది. ఆయనతోనే అలాంటి వ్యాఖ్యలు ఆగలేదు. టిడిపి అధినేత చంద్రబాబు సందర్భానుసారంగా తెలంగాణపై చేసే అసంబద్ధ వ్యాఖ్యలపైనా తీవ్ర వ్యతిరేకత ఎదురవుతోంది. ఇటీవల బెంగళూరు బిజెపి ఎంపి తేజస్వి సూర్య పార్లమెంట్లో తెలంగాణ ఏర్పాటును పాకిస్తాన్ విభజనతో పోల్చుతూ చేసిన వ్యాఖ్యలు కూడా తీవ్ర దుమారం రేపాయి. సమాజం వీటిని ఏకకంఠంతో వ్యతిరేకించింది. తాజాగా మరో టిడిపి నేత, ఈ ప్రాంతానికి చెందిన మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు కూడా 'తెలంగాణ అనే పదం డిక్షనరీలోనే లేదు' అని చేసిన వ్యాఖ్యలపై తీవ్ర ఖండనలు ఎదుర్కొన్నారు. తెలంగాణ చారిత్రక ఆధారాలను సైతం మేధావులు, చరిత్రకారులు రుజువులతో చూపారు. ఇక ఎపి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, తెలంగాణ పుష్కర కాల ఆవిర్భావం రోజున 'నవ నిర్మాణ సభ' పేరిట రాజధానిలో ప్రెస్ మీట్ పెట్టి 'తెలంగాణ నీ అయ్య జాగీరా..?' అని విద్వేషాలు రెచ్చగొట్టేలా కామెంట్ చేశారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి విడిపోయిన ఆంధ్ర రాష్ట్రం, అనంతరం హైదరాబాద్ రాష్ట్రంతో విలీనమై ఆంధ్రప్రదేశ్‌గా అవతరించింది. ఆరు దశాబ్దాల తర్వాత మళ్లీ స్వరాష్ట్రంగా విభాజితమైంది. ఇలా చూస్తే తెలంగాణ కేవలం ఒక భౌగోళిక ప్రాంతం కాదు. ఇది త్యాగాల చరిత్ర గల గడ్డ, పోరాటాల వారసత్వ బిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక అయిన నేల. రాష్ట్రం ఏర్పడి పన్నెండేళ్లు దాటినా, తెలంగాణ అస్తిత్వాన్ని ప్రశ్నించే శక్తులు వస్తే ఇక్కడి సమాజం నిశ్శబ్దంగా ఉండదు. తన యాసను, భాషను, సంస్కృతిని, చరిత్రను అవమానించే ప్రయత్నాలను సహించదు, తిప్పికొడుతుంది. తొలి, మలి దశల స్వరాష్ట్ర ఉద్యమ కాలాల్లో తెలంగాణ ప్రజానీకం ఎలా అప్రమత్తంగా ఉందో, రాష్ట్రం వచ్చిన తర్వాత కూడా అదే చైతన్యంతో స్పందిస్తోంది.

# భారత ఇంధన ఎగుమతులు పెరుగుదల

**న్యూఢిల్లీ :**

రష్యా రిఫైనరీలపై దాడులు తీవ్రం కావడంతో ప్రపంచ ఇంధన మార్కెట్‌లో తీవ్ర ఇబ్బందులు మొదలయ్యాయి. దీంతో ఆ కొరతను భర్తీ చేయడానికి భారత్ తన ఇంధన ఉత్పత్తుల ఎగుమతులను వేగవంతం చేసింది. ప్రైవేటు రంగంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్, నయారా ఎనర్జీ సంస్థలు బ్రెజిల్, తుర్కియే, యుఎఇ, పలు ఆఫ్రికా దేశాలకు భారీగా ఎగుమతి చేస్తున్నాయి. ఇప్పటి వరకు ఆయా దేశాలు రష్యాలో శుద్ధి చేసిన ఇంధనంపై ఇన్నాళ్లూ ఆధారపడ్డాయని ఎకనామిక్ టైమ్స్ కథనంలో పేర్కొంది. చమురు శుద్ధి సామర్థ్యం దెబ్బతినడంతో రష్యా దేశీయ అవసరాలపైనే ఎక్కువ దృష్టి సారించింది. శీతాకాలం సమీపిస్తుండటంతో.. రష్యాలో చమురు అవసరాలు భారీగా పెరగనున్నాయి. దీంతో సెప్టెంబర్ నెలలో రోజుకు రెండు లక్షల బ్యారెళ్ల ఇంధన ఎగుమతులను తగ్గించిందని క్లెప్లర్ నివేదికలో వెల్లడించింది. రిఫైనరీలు దెబ్బతినడం, పెట్రోల్, డీజిల్ ఎగుమతులపై నిషేధం వంటివి ప్రభావం చూపాయని ఆ సంస్థ నిపుణులు వెల్లడించారు. భారత్ నుంచి బ్రెజిల్‌కు శుద్ధి చేసిన ఇంధన ఎగుమతులు పెరిగి రోజుకు 97 వేల బ్యారెళ్లకు చేరాయి. ఆగస్టులో ఇవి కేవలం 40 వేల బ్యారెళ్లు మాత్రమే ఉన్నాయి. ఇక మన దేశం నుంచి తుర్కియేకు కూడా ఎగుమతులు అంతకు ముందు నెలతో పోలిస్తే 20 వేల బ్యారెళ్ల నుంచి 56 వేల బ్యారెళ్లకు చేరాయి. గతేడాది అసలు మన దేశం నుంచి తుర్కియేకు చమురు ఎగుమతి చేయలేదు. పై రెండు దేశాలకు అధికంగా రిలయన్స్ ఇండస్ట్రీస్ నుంచి ఎగుమతులు అవుతున్నాయి.



## కార్ల అమ్మకాలకు జిఎస్‌టి జోష్

ఇక యుఎఇకి భారత్ నుంచి శుద్ధి చేసిన ఇంధన ఎగుమతి పెరిగింది. ఆగస్టులో 1.4 లక్షల బ్యారెళ్లు కొనుగోలు చేయగా.. సెప్టెంబర్‌లో 2.01 లక్షల బ్యారెళ్లకు చేరడం గమనార్హం. మొత్తంగా భారత్ నుంచి శుద్ధి చేసిన ఇంధన ఎగుమతులు గత నెల ఏకంగా 14 శాతం పెరిగి రోజుకు 1.59 మిలియన్ పీపాలుగా నమోదయ్యాయి.

# కంపెనీ అవసరాలు తీర్చలేని వారు ఇంటికే

## చర్యలు ప్రారంభించిన టిసిఎస్

**న్యూఢిల్లీ :**

ప్రఖ్యాత ఐటి సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) లేఆఫ్‌ల ప్రక్రియను ప్రారంభించింది. ప్రస్తుత ఆటోమేషన్ యుగంలో కంపెనీ అవసరాలను తీర్చలేని ఉద్యోగులను ఇంటికి పంపిస్తోంది. అయితే, దీర్ఘకాలం కంపెనీతో అనుబంధం కలిగిన ఉద్యోగులకు మాత్రం దాదాపు రెండేళ్ల వేతనం పరిహారంగా చెల్లించనుంది. ఈ ఏడాది జులైలో ప్రకటించిన 12 వేల మందికి లేఆఫ్‌ల ప్రకటనలో భాగంగా ఈ ప్రక్రియను చేపట్టింది. క్లయింట్ అవసరాలు తీర్చలేని, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా నైపుణ్యాలు లేని ఉద్యోగులను టిసిఎస్ తొలగిస్తోంది. ఇందులో భాగంగా మూడు నెలల నోటీసు పీరియడ్ ఇస్తోంది. అంటే ఆ మూడు నెలలకు కంపెనీ వేతనంగా చెల్లిస్తుంది. దీనికి అదనంగా ఆరు నెలల నుంచి 2 ఏళ్ల వరకు వేతనాన్ని పరిహార ప్యాకేజీ కింద చెల్లించనుంది. అయితే, ఎవరైతే 8 నెలలకు మించి బెంచ్‌పై ఉంటారో వారికి 'సింప్లర్ ప్యాకేజీ' మాత్రమే చెల్లిస్తారు. అంటే నోటీసు పీరియడ్ వేతనాన్ని మాత్రమే చెల్లిస్తారు.

## గరిష్టంగా రెండేళ్లు

కంపెనీలో 10–15 ఏళ్లుగా ఉద్యోగం చేస్తూ తాజా లేఆఫ్‌లలో ఉద్యోగం కోల్పోయిన వారికి ఏడాదిన్నర వేతనాన్ని పరిహారంగా చెల్లిస్తారు. అదే 15 ఏళ్లు దాటిన వారికి గరిష్టంగా రెండేళ్ల వేతనంగా ఇస్తారు. దీంతోపాటు అదనంగా ఔట్‌ప్లేస్‌మెంట్ సేవలు లభిస్తాయి. అవసరమైన వారికి టిసిఎస్ కేర్స్ ప్రోగ్రామ్ కింద మానసిక ఆరోగ్యానికి సంబంధించిన చికిత్స లేదా థెరపీని అందిస్తారు. దీంతో పాటు రిటైర్మెంట్‌కు దగ్గరపడిన వారికి ముందస్తు ఉద్యోగ విరమణకు టిసిఎస్ అవకాశం కల్పిస్తోంది. వీరికి 6 నెలల నుంచి 2 ఏళ్ల వరకు వేతనాన్ని పరిహార ప్యాకేజీ చెల్లించడంతోపాటు బీమా ప్రయోజనాలను కల్పిస్తారు.




RNI.No. TELTEL/2010/32434
తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# పాత జిఎస్టి చివరి నెల ఆదాయం 3,653 కోట్లు

**అమరావతి :**

పాత జిఎస్టి ధరల మేరకు సెప్టెంబర్ నెలలో 3,653 కోట్లు వసూలైంది. ఈ ధరల మేరకు ఇదే చివరి నెల కావడం విశేషం. అయితే గత నెలలో చివరి తొమ్మిది రోజులు కొత్త జిఎస్ టి స్లాబులు అమలులోకి వచ్చినప్పటికీ మెజార్టీ రోజులు పాత స్లాబుల్లోనే ఉన్నాయి,. దీంతో ఆ నెలలో వచ్చిన ఆదాయాన్ని అంతా పాత జిఎస్టి కిందకే లెక్క వేసినట్లు అధికారులు చెబుతున్నారు. అక్టోబర్ కు సంబంధించి గణాంకాలు నవంబర్ లో సిద్ధమవుతాయని, వాటి ఆధారంగా కొత్త జిఎన్ టి స్లాబుల వల్ల కలిగే లాభ నష్టాలను అంచనా వేయడం సాధ్యమవుతుందని అంటున్నారు. తాజాగా వాణిజ్య పన్నులశాఖ వెల్లడించిన వివరాల మేరకు సెప్టెంబర్ 3,653 కోట్లు జిఎన్టిగా సమకూరింది. గత ఏడాది సెప్టెంబర్ నెల్లో 3,506 కోట్లు వసూలు కాగా, తాజా ఆదాయం సుమారుగా 650 కోట్లు ఎక్కువగా వచ్చింది. ఈ ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబర్ వరకు మొత్తం పన్నుల వసూళ్లు 26,685 కోట్లుగా తేలింది. ఇందులో జిఎస్టి ద్వారా 17,556 కోట్లు రాగా, రద్దయిన పాత పన్ను చట్టాల ద్వారా 127 కోట్లు, పెట్రోలియం ఉత్పత్తుల ద్వారా వచ్చే వ్యాట్ నుంచి 8,245 కోట్లు, మద్యంపై వ్యాట్ ద్వారా 494 కోట్లు, వృత్తి పన్ను ద్వారా 264 కోట్లు వచ్చినట్లు తేల్చారు. గత ఏడాది సెప్టెంబర్ వరకు పోల్చిచూస్తే పెట్రో ఉత్పత్తుల ద్వారా మాత్రం కేవలం 1.72 శాతమే ఆదాయం పెరగడం గమనార్హం. 2024లో 8,105 కోట్లు రాగా, ఈ ఏడాది 8,245 కోట్లు మాత్రమే పన్ను రూపంలో చేతికందింది.

## రెట్టింపైన వసూళ్లు

జిఎస్టి అమలు ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు జిఎస్టి వసూళ్లు రెట్టింపయ్యాయి. గతేడాది కన్నా ఈ సెప్టెంబర్ లోనే కొంత వసూళ్లు పెరగడం విశేషం. 2017 సెప్టెంబర్లో 1,802 కోట్లు జిఎస్టి రూపంలో రాగా, 2018లో 2,023 కోట్లు, 2019లో 1,985 కోట్లు చేతికందాయి. ఆ తరువాత క్రమంగా పెరుగుతూ 2023 నాటికి 3,658 కోట్లుగా వసూళ్లు నమోదైంది.



తెలంగాణ ఉద్యమ కారుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు గౌరవ శ్రీ దుబ్బాక నర్సింహారెడ్డి అన్న గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ మంచి ఆరోగ్యం ఆయుస్స్ అన్న కు అన్న కుటుంబానికి ఇవ్వాలని ఆ యేసుక్రీస్తు ప్రభును కోరుకుంటూ ప్రార్ధన చేస్తున్నా ఆమేన్

## గోళ్ళ రమేష్

## సీనియర్ జరలిస్ట్ లీడర్

## అన్వేషనేత్రం ఎడిటర్

# దివంగత పాత్రికేయుడు పాలకూరి శేఖర్‌కు గార్లపాటి కృష్ణారెడ్డి నివాళి

### టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా కమిటీ తరపున సంతాపం



**నల్లగొండ, జూన్ 12 (అన్వేషనేత్రం ప్రతినిధి) :**

నల్లగొండ మండలం అన్నెపర్తి గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు దివంగత పాలకూరి శేఖర్ భౌతికకాయాన్ని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన శేఖర్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి దోటి శ్రీనివాస్ పాల్గొని శేఖర్‌కు నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా గార్లపాటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ, పాలకూరి శేఖర్ పాత్రికేయ రంగానికి విశేష సేవలందించారని, ఆయన మరణం జర్నలిస్టు లోకానికి తీరని లోటని పేర్కొన్నారు. శేఖర్ కుటుంబానికి టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా కమిటీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. శేఖర్ అకాల మరణం పట్ల టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నల్లగొండ జిల్లా కమిటీ ప్రగాఢ సంతాపం ప్రకటించింది. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించింది.

# జస్టిస్ కె. జి.బాలకృష్ణన్ కమిషన్ గడువు పెంచాలి

### గ్రామ స్థాయిలో దళిత క్రైస్తవుల రిజర్వేషన్లపై సమగ్ర విచారణ చేపట్టలి

### మాల మాదిగలు మతం మారిన సామాజిక వివక్ష తప్పడం లేదు - రిజర్వేషన్ ఇవ్వాల్సిందే బిషప్ దుర్గం ప్రభాకర్

**సూర్యాపేట జిల్లా న్యూస్ జూన్ :12 (అన్వేషనేత్రం):**

తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ - నాయకులు జూన్12 శుక్రవారం : సూర్యాపేట రూరల్ మండల కేంద్రం, కేసారం గ్రామం లో బేతెస్థ ప్రార్ధన మందిరం నందు పాస్టర్స్ సమావేశంలో బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ మతం మారిన దళిత క్రైస్తవులకు వివక్ష తప్పట్లేదు అనీ, ఆర్థికంగా, రాజకీయం గా వెనుకనే ఉన్నామని,రిజర్వేషన్ల అమలుపై కేంద్రం నియమించిన సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి, జస్టిస్ కేజీ బాలకృష్ణన్ కమిషన్ నుకు గడువు పెంచాలని, గ్రామ స్థాయిలో కి వచ్చి సమగ్ర విచారణ జరిపి ముస్లింల, సిక్కు, బౌద్ధ మతం వారికి ఎస్సీ హోదా కల్పించినట్టే క్రైస్తవ మతం మారిన దళితులకు ఎస్సీ హోదా కల్పించాలని. ఈ అంశాలపై దాదాపు నాలుగేళ్ల పాటు సుదీర్ఘ అధ్యయనం చేసిన కూడ గ్రామ స్థాయిలో సమగ్ర విచారణ జరుగలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నామన్నారు. జస్టిస్ కేజీ బాలకృష్ణన్ కమిషన్ నివేదికపై దేశవ్యాప్తంగా ఉత్కంఠ నెలకొన్నది. మతం మారిన తర్వాత కూడా దళితులు సామాజిక వివక్షను తీవ్రంగా ఎదుర్కుంటున్నారు అనీ గతం లో రంగనాథ్ మిశ్ర కమిషన్ ఆరా తీసిందమీ గుర్తు చేస్తూ. రాజకీయాలకు అతీతంగా రాజ్యాంగ బద్దంగా సమన్యాయం చేయాలనీ ,1950 నాటి రాజ్యాంగం ఉత్తర్వు ప్రకారం హిందూ, సిక్కు, బౌద్ధ మతం వారికి యస్సి హోదా కల్పించినట్టు క్రైస్తవులకు కూడా వర్తింప చేయాలి క్రైస్తవ మతాల్లో కుల వ్యవస్థ లేదంటూ ఇప్పటికే సుప్రీంకోర్టులో కేంద్రం తప్పుడు అఫిడవిట్ దాఖలు చేసిందనీ దాన్ని వెనక్కి తీసుకొని క్రైస్తవులకు న్యాయం చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమం లో సువార్త చర్చ్ ఆంధ్ర, తెలంగాణ రాష్టల కో ఆర్డినేటర్ పాస్టర్ సీ. హెచ్. శ్యాంప్రసాద్, సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ అధ్యక్షులు రెవ. జలగం జేమ్స్, సూర్యాపేట రూరల్ అధ్యక్షులు యల్క ప్రభాకర్, రెవ. ఏర్పుల క్రిస్టోఫర్, రెవ. పంది మార్కు, బొక్క ఏలీయా రాజు, సి. హెచ్. కిరణ్ కుమార్, యం. రూబెన్ తదితరులు పాల్గొన్నారు.




# చత్తీస్గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి తో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటి

గురువారం రాత్రి హైదరాబాద్ కు చేరుకున్న చత్తీస్ ఘడ్ ముఖ్యమంత్రి శ్రీ విష్ణు దేవ్ సాయి గారిని హైదరాబాద్ లోని పార్క్ హయత్ లో మర్యాద పూర్వకంగా స్వాగతం పలికిన రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు.అనంతరం రాష్ట్ర నీటిపారుదల శాఖ ఇంజినీరింగ్ అధికారుల బృందంతో పార్క్ హయత్ లో చత్తీస్ ఘడ్ ముఖ్యమంత్రి శ్రీ విష్ణు దేవ్ సాయి గారితో సమావేశంలో పాల్గొన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చత్తీస్ ఘడ్-తెలంగాణా రాష్ట్ర సరిహద్దుల్లో నిర్మిస్తున్న సమ్మక్క-సారక్క ఎత్తిపోతల పధకం పై సుధీర్ఘంగా సమీక్షించిన మీదట తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న సమ్మక్క-సారక్క ఎత్తిపోతల పథకానికి చీూజ ఇవ్వాలంటూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం తరపున విజ్ఞాపన పత్రాన్ని





సమర్పించారుసమ్మక్క-సారక్క ఎత్తిపోతల పథకానికి చీూజ కోసం చత్తీస్ఘడ్ సీఎంతో మంత్రి ఉత్తమ్ కీలక సమావేశంఅనుమతుల సాధనకు తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక చొరవ -- రైతుల ప్రయోజనాలే లక్ష్యం సమ్మక్క-సారక్క ఎత్తిపోతల పథకానికి అనుమతుల కోసం తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక చొరవ హైదరాబాద్ చేరుకున్న చత్తీస్ఘడ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి గారికి మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఘన స్వాగతం. పార్క్ హయత్‌లో చత్తీస్ఘడ్ ముఖ్యమంత్రితో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక సమావేశం. తెలంగాణ నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో కలిసి సమ్మక్క-సారక్క ఎత్తిపోతల పథకంపై సమగ్ర సమీక్ష. తెలంగాణ-- చత్తీస్ఘడ్ రాష్ట్రాల మధ్య సమన్వయంతో ప్రాజెక్టు అనుమతుల ప్రక్రియ వేగవంతానికి చర్యలు.



యాదవ చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు గోపు ఐలయ్య యాదవ్ గారు ఇటీవల స్వర్గస్తులైనందున వారి కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ అరిగెల నాగేశ్వర్ యాదవ్, యాదవ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు- ఐలేష్ యాదవ్, యాదవ చైతన్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు -గుంపుల ఓదెల యాదవ్, యాదవ చైతన్య వేదిక నాయకులు కన్నెబోయిన సమ్మయ్య యాదవ్, ఎలుక పెల్లి లచ్చయ్య యాదవ్, గోపుకొమురయ్య యాదవ్, జును బాల శ్రీనివాస్ యాదవ్, గుంపుల బాలరాజు యాదవ్, కందుల సతీష్ యాదవ్, మెరుగు మొండయ్య యాదవ్, గండు తిరుపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు



రాజన్న సిరిసిల్ల ...
వేములవాడ పట్టణంలో మహాలింగేశ్వర గార్డెన్స్ లో టీపీసీసీ ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పై దీూా లకు అవగాహన కార్యక్రమం..ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్, వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు,పిసిసి పరిశీలకులు గోపిశెట్టి రాఘవేందర్ , జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు...



ఈరోజు తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని 10 వ వార్డు వాస్తవ్యులు కేశెట్టి శ్రీనివాస్, వేణు మరియు సతీష్ గార్ల తండ్రిగారైన కేశెట్టి రాజేశ్వర్ గారు పరమపదించగా వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ పెదగాని సోమన్న గారు, దొంగరి శంకర్ గారు మరియు సోమ సత్తయ్య చారి గారు తదితరులు నివాళులర్పించడం జరిగింది


# సమాచార హక్కు చట్టం-2005 పూర్తి స్థాయిలో అమలు చేయాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:12/06/2026**

నాడు లిసమచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ చైర్మన్ మరియు సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపకులు డాక్టర్ చంటి ముదిరాజ్ సార్ ల్నిఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సభ్యులంతా కలిసి ప్రతీ మండలంలో మరియు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో, మున్సిపాలిటీ కార్యాలయాల్లో,ప్రభుత్వ మరియు ప్రభుత్వేతర



కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం ౣ×ూ, ఘౣ×ూ (పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ మరియు అప్పిలేట్ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్) ల యొక్క సమాచారం వారి ఫోన్ నంబర్లను ప్రజలకు అందుబాటులో ఉంచాలని , అన్ని సంస్థలల్లో సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ﬤ× పెట్టుకున్న ప్రతీ పౌరుడికి కోరిన సమాచారాన్ని నిర్ణీత సమయంలో సరైన సమాచారం అందించాలని , ప్రజలకు ﬤ× చట్టం పై అవగాహన కల్పించడానికి తగిన కార్యక్రమాలు చేపట్టాలని, సమాచార హక్కు చట్టం పూర్తి స్థాయి లో అమలు అయ్యేలా సహకరించాలని కోరాము. లిఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్ర ఎక్సుగిటీవ్ మెంబర్ భారత కవి కనకాంబరం గారు మరియు సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ సర్దార్ గారు మరియు సంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ మురళీధర్ గారు,సంగారెడ్డి జిల్లా సెక్రటరీ బండి పురుషోత్తం గారు, సంగారెడ్డి జిల్లా సెక్రటరీ మొహమ్మద్ షాదుల్ గారు,సంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జ ూ రాములు గారు,లితదితరలు పాల్గొన్నారు.






# ముహర్రం-2026 ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన గౌరవ మంత్రి మహమ్మద్ అజహరుద్దీన్ -- ప్రశాంతంగా, సజావుగా నిర్వహణకు అధికారులకు ఆదేశాలు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ మరియు మైనారిటీల సంక్షేమ శాఖ గౌరవ మంత్రి మహమ్మద్ అజహరుద్దీన్ గారు నేడు రాష్ట్ర సచివాలయంలో ముహర్రం-2026 ఏర్పాట్లపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టిమ్రిస్ ఛైర్మన్ ఫహీమ్ ఖురేషీ, మైనారిటీల సంక్షేమ శాఖ కార్యదర్శి బి. షఫియుల్లా, మైనారిటీల సంక్షేమ శాఖ డైరెక్టర్, జిల్లా కలెక్టర్లు, పోలీసు కమిషనర్లు మరియు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.సచివాలయం మొదటి అంతస్తులోని కాన్ఫరెన్స్ హాల్ (రూమ్ నెం.22)లో జరిగిన ఈ సమావేశంలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల కలెక్టర్లు, జీహెచ్ఎంసీ హైదరాబాద్, సైబరాబాద్ మరియు మల్కాజిగిరి కమిషనర్లు, టీజీఎస్‌పీడీసీఎల్ చైర్మన్ ఒ మేనేజింగ్ డైరెక్టర్, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ మేనేజింగ్ డైరెక్టర్, టీజీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ ఒ మేనేజింగ్ డైరెక్టర్, హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి మరియు ఫ్యూచర్ సిటీ పోలీసు కమిషనరేట్ల కమిషనర్లు, తెలంగాణ వక్ఫ్ బోర్డు సీఈఓ, హైదరాబాద్ మరియు రంగారెడ్డి జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారులు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.సమావేశంలో ముహర్రం సందర్భంగా నిర్వహించే చారిత్రాత్మక బీబీ-కా-ఆలం ఊరేగింపుతో పాటు ఇతర ఏర్పాట్లను మంత్రి సమీక్షించి, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా చూడాలని ఆదేశించారు.పారిశుధ్యం, వీధి దీపాలు, తాగునీటి సదుపాయం, వైద్య సేవలు, రవాణా, శాంతిభద్రతలు, ట్రాఫిక్ నిర్వహణ మరియు నిరంతర విద్యుత్ సరఫరా వంటి అంశాలపై ప్రత్యేక



దృష్టి సారించాలని సూచించారు. ఆశూర్‌ఖానాల పరిశుభ్రత, రహదారుల మరమ్మతులు, డ్రైనేజీ మరియు మురుగునీటి పనులు, వైద్య బృందాల ఏర్పాటు, అగ్నిమాపక భద్రతా చర్యలు మరియు ప్రజా సౌకర్యాల కల్పనపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని ఆదేశించారు.ముహర్రం ఊరేగింపుల సందర్భంగా భక్తుల భద్రత కోసం తగిన భద్రతా మరియు ట్రాఫిక్ ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. అలాగే భక్తులు మరియు సాధారణ ప్రజల సౌకర్యార్థం ఆర్టీసీ అధికారులు తగిన సంఖ్యలో బస్సులను నడపాలని సూచించారు.బీబీ-కా-ఆలం ఊరేగింపులో పాల్గొనే సంప్రదాయ ఏనుగు ఏర్పాట్లపై కూడా మంత్రి సమీక్ష నిర్వహించి, అవసరమైన అన్ని అనుమతులు మరియు ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. ఆశూర్‌ఖానాలు మరియు సబీళ్లలో మరమ్మతులు, నిర్వహణ పనులను సకాలంలో



పూర్తి చేసేందుకు తెలంగాణ వక్ఫ్ బోర్డు అన్ని శాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.గత సమీక్ష సమావేశాల్లో గౌరవ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మరియు ఇతర ప్రజాప్రతినిధులు చేసిన సూచనలు, విజ్ఞప్తులను అధికారుల దృష్టికి తీసుకువచ్చిన మంత్రి, వాటిని పరిశీలించి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ ఏడాది ముహర్రం ఏర్పాట్లు మరింత మెరుగ్గా ఉండేలా సమర్థవంతమైన ప్రణాళిక, బలమైన సమన్వయం మరియు పనుల సకాల అమలుపై దృష్టి పెట్టాలని మంత్రి సూచించారు. గత అనుభవాల నుండి పాఠాలు నేర్చుకుని లోపాలను గుర్తించి, ముహర్రం-2026ను మరింత క్రమబద్ధంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.సమాజ పెద్దలు, మత గురువులు, ఆశూర్‌ఖానా కమిటీలు మరియు నిర్వాహకులతో నిరంతర సంప్రదింపులు కొనసాగిస్తూ స్థానిక అవసరాలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. అధికారులు క్రమం తప్పకుండా క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించి పురోగతి నివేదికలను సమర్పించాలని ఆదేశించారు.ముహర్రం కాలంలో ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే స్పందించేలా అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముహర్రం ఆచరించేందుకు ప్రతి శాఖ అంకితభావంతో, సమన్వయంతో పనిచేయాలని ఆయన పేర్కొన్నారు.ముహర్రం మరియు సాంస్కృతిక ప్రాధాన్యతను కాపాడేందుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించిన గౌరవ మంత్రి మహమ్మద్ అజహరుద్దీన్ గారు, ముహర్రం-2026ను ప్రశాంతంగా, సురక్షితంగా మరియు విజయవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని తెలిపారు. కార్యక్రమాల ప్రారంభానికి ముందే అన్ని శాఖలు తమ బాధ్యతలను పూర్తి చేయాలని ఆదేశించారు.



# సిబ్బందికి దక్కాల్సిన ప్రయోజనాలు, హక్కులు సంపూర్ణంగా దక్కుతాయి

**అన్వేషనేత్రం న్యూస్ హైదరాబాద్**

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలన దేవాదాయశాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు,అర్చకులు, ఇతర సిబ్బందికి దక్కాల్సిన ప్రయోజనాలు, హక్కులు సంపూర్ణంగా దక్కుతాయని అటవీ,పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ గారు అన్నారు. ఈ రోజు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో గ్రేడ్-2 నుంచి గ్రేడ్-1 కార్యనిర్వహణ అధికారులుగా పదోన్నతి పొందిన 26 మంది ఈవోలకు ప్రమోషన్ ఉత్తర్వుల అందజేత కార్యక్రమం మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ గారి ఆధ్వర్యంలో జరిగింది. అలాగే రాష్ట్రంలోని అర్చకులు, ఇతర ఉద్యోగులకు ఉద్దేశించిన 'అర్చక, ఇతర ఉద్యోగుల సంక్షేమ నిధి ట్రస్టు' ద్వారా రిటైర్మెంట్ గ్రాట్యుటీ, ఉపనయనం గ్రాంట్, ఇంటి







నిర్మాణ పథకం, విద్యా పథకం తదితర సంక్షేమ పథకాల ప్రయోజనాల పెంపు వివరాలను వారి హర్షధ్వానాల మధ్య మంత్రి గారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్ వి.హన్మంతరావు, పలువురు ఈవోలు, తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగ జెఎసి కన్వీనర్ డివిఆర్ శర్మ, అర్చక సంఘాల ప్రతినిధులు, పలువురు ఉద్యోగులు, అర్చకుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, ఈవోల ప్రమోషన్లను ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నదని అన్నారు. నిబంధనల ప్రకారం వారికి దక్కాల్సిన ప్రయోజనాలు దక్కి తీరాలన్న లక్ష్యంతో ఈవోల పదోన్నతుల ప్రక్రియను పకడ్బందీగా చేపట్టామని తెలిపారు. ఈ సందర్భంగా ఏడు జోన్ల పరిధిలో గ్రేడ్-2 నుంచి గ్రేడ్-1 కార్యనిర్వహణ అధికారులుగా పదోన్నతి పొందిన 26 మంది ఈవోలకు ప్రమోషన్ ఉత్తర్వులను తన స్వహస్తాలతో అందించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగులు, అర్చకులు సంతృప్తిగా వుంటేనే వారు నిబద్ధతతో పనిచేస్తారని ప్రజా ప్రభుత్వం విశ్వసిస్తుందని అన్నారు. త్వరలో ఏసి నుంచి డిసి ప్రమోషన్లు, ఈవోల ప్రమోషన్లు చేపట్టనున్నట్టు మంత్రి సురేఖ తెలిపారు. దేవాలయాల నిర్వహణను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈవోల కోరిక మేరకు దేవాలయాల నిర్వహణ కోసం అదనపు సిబ్బంది నియమిస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ దిశగా కార్యాచరణను ప్రారంభించాలని కమిషనర్ వి. హన్మంతరావుకు మంత్రి సురేఖ సూచించారు. అర్చకులు, ఇతర సిబ్బందికి 'అర్చక, ఇతర ఉద్యోగుల సంక్షేమ నిధి' ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఆర్థిక ప్రయోజనాలు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పెంచినప్పటికీ, ఆ ప్రయోజనాలు వారి అవసరాలు తీర్చడం లేదనే ఆలోచనతో మరోమారు పెంచినట్లు మంత్రి సురేఖ ప్రకటించారు. పెంచిన మొత్తాలను ఏప్రిల్ 1, 2026 నుంచే అమల్లోకి వచ్చాయని మంత్రి స్పష్టం చేశారు. అర్చకులు సంతోషంగా, సంతృప్తిగా వుంటేనే వారు చూపే ఆదరణతో భక్తులకు మంచి జరుగుతుందని, పూజలు ఫలిస్తాయని మంత్రి అన్నారు. పథకాల ప్రయోజనాల అమలుకు త్వరలో వెబ్సైట్ తో పాటు యాప్ ను అందుబాటులోకి తేవాలని, దీని ద్వారా వారికి ప్రయోజనాలు సులభంగా అందుతాయని మంత్రి సురేఖ కమిషనర్ హన్మంతరావుకు ఆదేశాలిచ్చారు. గ్రీన్ ఛానల్ ద్వారా ఆర్థిక ప్రయోజనాలు ప్రత్యక్షంగా అర్చకుల బ్యాంకు ఖాతాల్లో పడేలా డిజిటల్ వ్యవస్థను తీసుకురావాలని సూచించారు. ఈ వర్షాకాలం సీజన్ లో దేవాలయాలు పచ్చదనంతో ఆహ్లాదాన్ని పంచేలా చెట్లు నాటే కార్యక్రమాన్ని విరివిగా చేపట్టాలని మంత్రి సురేఖ కమిషనర్ కు సూచించారు. ఈవోలు ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది అంతా కలిసి ఈ కార్యక్రమాన్ని బాగా నిర్వహించాలని ఆదేశించారు. సుదీర్ఘకాలంగా పెండింగ్ లో వున్న తమకు గ్రేడ్ 1 ఈవోలుగా పదోన్నతి పొందటంతో వారు వారి హర్షాతిరేకాలకు సెక్రటేరియట్ లోని మంత్రి సురేఖ గారి కార్యాలయం వేదికగా నిలిచింది. ఇప్పటికే అర్చక,ఇతర ఉద్యోగుల సంక్షేమ నిధి ద్వారా అందుతున్న ప్రయోజనాలతో సంతోషాల్లో మునిగితేలుతున్న అర్చకులు, మరోసారి ప్రయోజనాల పెంపుతో భావోద్వేగానికి లోనయ్యారు. ప్రజా ప్రభుత్వం తమ పై వరాల జల్లు కురిపించిందని ఆనంద భాష్పాలు రాల్చారు. ఎంతో ఉత్సాహంగా సాగిన ఈ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ గారిని ఉద్యోగులు, అర్చకులు అభినందలతో ముంచెత్తారు. దేవాదాయ శాఖ ఉన్నతికి, ఉద్యోగులు, అర్చకులు సంక్షేమమే లక్ష్యంగా సునిశిత దృష్టితో పనిచేస్తున్న మంత్రి కొండా సురేఖ గారిపేరు దేవాదాయ శాఖ చరిత్రలో అజరామరంగా నిలుస్తుందని వారు భావోద్రిక్తులయ్యారు

# సమ్మక్క--సారక్క బ్యారేజ్‌కు మార్గం సుగమం

**ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయితో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక భేటీ**

**సమ్మక్క--సారక్క ప్రాజెక్టు ఎన్‌ఓసీ కోసం తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక చొరవ**

**అంతర్‌రాష్ట్ర సత్సంబంధాలతో ప్రాజెక్టు అనుమతులకు వేగం**

**సానుకూలంగా స్పందించిన ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి**

**సర్వే ఖర్చుల కోసం రూ.9.883 కోట్లు విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం**

**ముంపు ప్రభావిత భూములకు చట్టబద్ధ పరిహారం చెల్లించేందుకు సిద్ధం**

**4.40 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణకు భారీ ఊతం**

**రామప్ప--పాకాల లింక్ కాలువ ద్వారా అదనంగా 30 వేల ఎకరాలకు సాగునీరు**

**చదేవాదుల ఆయకట్టు స్థిరీకరణతో పాటు వందల గ్రామాలకు తాగునీటి ప్రయోజనం**

**-మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**హైదరాబాద్, జూన్ 12:**

గోదావరి నదిపై నిర్మించ తలపెట్టిన సమ్మక్క--సారక్క బ్యారేజ్ / సమ్మక్క సాగర్ ప్రాజెక్టు అనుమతుల సాధనలో తెలంగాణ ప్రభుత్వం మరో కీలక ముందడుగు పడిందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. గురువారం రాత్రి హైదరాబాద్‌కు వచ్చిన ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి శ్రీ విష్ణు దేవ్ సాయి తో హైదరాబాద్‌లోని పార్క్ హయత్‌లో రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఘనంగా స్వాగతించారు.అనంతరం రాష్ట్ర నీటిపారుదల శాఖ ఇంజినీరింగ్ అధికారుల బృందంతో కలిసి ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రితో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఛత్తీస్‌గఢ్--తెలంగాణ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతంలో నిర్మించ తలపెట్టిన సమ్మక్క--సారక్క ప్రాజెక్టుపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రాజెక్టు డీపీఆర్‌ను కేంద్ర జల సంఘం తుది పరిశీలనకు తీసుకెళ్లేందుకు అవసరమైన అభ్యంతర రహిత పత్రం --- ఎన్‌ఓసీ --- జారీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం తరఫున మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారిక విజ్ఞాపన పత్రాన్ని ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రికి సమర్పించారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గోదావరి జలాల వినియోగం, పెండింగ్ నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తి, రైతాంగానికి శాశ్వత సాగునీటి భద్రత కల్పించడం వంటి అంశాలకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సమ్మక్క--సారక్క బ్యారేజ్ తెలంగాణ రైతాంగానికి అత్యంత కీలకమైన ప్రాజెక్టు అని ఆయన వివరించారు.ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి శ్రీ విష్ణు దేవ్ సాయి గారు తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించారని, అంశాన్ని సానుభూతితో పరిశీలిస్తామని హామీ ఇచ్చారని మంత్రి తెలిపారు. ఈ పరిణామం సమ్మక్క--సారక్క ప్రాజెక్టు అనుమతుల ప్రక్రియలో కీలక మలుపుగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.కేంద్ర జల సంఘంలోని అంతర్‌రాష్ట్ర వ్యవహారాల డైరెక్టరేట్ మినహా మిగతా అన్ని ప్రధాన డైరెక్టరేట్ల నుంచి ప్రాజెక్టుకు ఇప్పటికే అనుమతులు లభించాయని మంత్రి వెల్లడించారు. ఎన్‌ఓసీ లేకపోవడం వల్ల మాత్రమే డీపీఆర్ తుది పరిశీలన నిలిచిపోయిన విషయాన్ని ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు.ప్రాజెక్టు ముంపు, బ్యాక్‌వాటర్ ప్రభావిత ప్రాంతాలపై ఇరు రాష్ట్రాల ఇంజినీర్లు ఇప్పటికే సంయుక్త సర్వే నిర్వహించారని మంత్రి తెలిపారు. మరింత ఖచ్చితమైన సర్వే కోసం ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కోరిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తి సహకారం అందించిందన్నారు. సర్వే ఖర్చుల కోసం రూ.9.883 కోట్లను 2026 ఏప్రిల్‌లో ఛత్తీస్‌గఢ్ జలవనరుల శాఖకు విడుదల చేసినట్లు ఆయన వివరించారు. ప్రస్తుతం బీజాపూర్ జిల్లాలో సర్వే పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.ముంపు లేదా బ్యాక్‌వాటర్ ప్రభావిత భూములు గుర్తించిన పక్షంలో చట్టబద్ధంగా పరిహారం చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి స్పష్టం చేశారు. అవసరమైతే పరిహార మొత్తాన్ని ముందుగానే డిపాజిట్ చేసేందుకు కూడా తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వానికి తెలియజేసినట్లు ఆయన పేర్కొన్నారు.సమ్మక్క--సారక్క ప్రాజెక్టు మూలాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన పీవీ నరసింహారావు కంతనపల్లి సుజల స్రవంతి పథకంలో ఉన్నాయని మంత్రి వివరించారు. గోదావరి నదిపై కంతనపల్లి వద్ద బ్యారేజ్ నిర్మించి ఎస్సారెస్పీ స్టేజ్--2 ఆయకట్టును స్థిరీకరించడం లక్ష్యంగా ఈ ప్రాజెక్టు రూపొందించబడిందన్నారు. 2009 ఫిబ్రవరి 10న జారీ చేసిన జీఓ ఎంఎస్ నెం.27 ద్వారా ప్రాజెక్టుకు పరిపాలనా అనుమతి లభించిందని, 2012 మార్చి 2న కేంద్ర జల సంఘం డీపీఆర్ తయారీకి సూత్రప్రాయ అనుమతి ఇచ్చిందని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నీటిపారుదల రంగ పునర్వ్యవస్థీకరణలో భాగంగా ప్రాజెక్టును పునఃరూపకల్పన చేశారని మంత్రి తెలిపారు. సాంకేతిక అధ్యయనాల అనంతరం బ్యారేజ్‌ను ములుగు జిల్లాలోని తుపాకులగూడెం వద్ద నిర్మించడం సాంకేతికంగా, ఆర్థికంగా మరింత ప్రయోజనకరమని తేలిందన్నారు. ఈ మార్పుతో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో ముంపు ప్రభావం గణనీయంగా తగ్గిందని వివరించారు.

సమ్మక్క--సారక్క బ్యారేజ్ ద్వారా గోదావరి నుంచి 46.96 టీఎంసీల నీటిని మళ్లించి ఎస్సారెస్పీ స్టేజ్--2 కింద 4.40 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించనున్నట్లు మంత్రి తెలిపారు. అదనంగా రామప్ప--పాకాల లింక్ కాలువ ద్వారా మరో 30 వేల ఎకరాలకు కొత్తగా సాగునీటి సౌకర్యం కల్పించనున్నట్లు చెప్పారు.ఈ ప్రాజెక్టు ద్వారా సూర్యాపేట జిల్లాలో 2,34,199 ఎకరాలు, మహబూబాబాద్ జిల్లాలో 96,494 ఎకరాలు, ఖమ్మం జిల్లాలో 85,774 ఎకరాలు, వరంగల్ జిల్లాలో 22,422 ఎకరాలు, జనగామ జిల్లాలో 1,111 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణకు ప్రయోజనం కలుగుతుందని ఆయన తెలిపారు. రామప్ప--పాకాల లింక్ కాలువ ద్వారా ములుగు జిల్లాలో 8,000 ఎకరాలు, వరంగల్ నర్సంపేట ప్రాంతంలో 22,000 ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందన్నారు.ఇదే కాకుండా జె. చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల పథకంలోని కొంత ఆయకట్టు స్థిరీకరణకు కూడా ఈ ప్రాజెక్టు ఉపయోగపడుతుందని మంత్రి తెలిపారు ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లోని వందలాది గ్రామాలకు తాగునీటి ప్రయోజనం చేకూరుతుందని వివరించారు.ప్రాజెక్టు డీపీఆర్‌ను 2021 ఆగస్టు 31న కేంద్ర జల సంఘానికి సమర్పించినట్లు మంత్రి తెలిపారు. హైడ్రాలజీ డైరెక్టరేట్, కాస్ట్ ఎస్టిమేట్స్ డైరెక్టరేట్, గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ, కేంద్ర భూగర్భ జల మండలి సహా పలు ప్రధాన అనుమతులు ఇప్పటికే లభించాయని చెప్పారు. 2024 జూలై నుంచి 2026 జనవరి వరకు కేంద్ర జల సంఘం కోరిన వివరణలన్నింటికీ తెలంగాణ నీటిపారుదల శాఖ సమగ్ర సమాధానాలు సమర్పించిందన్నారు.



# నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికై కృషి చేస్తున్న ప్రజా నాయకుడు సేవకుడు మన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు





ఈరోజు జనగామ నియోజక వర్గంలోని మరిగడి ఎమ్ తండా గ్రామానికి చెందిన సర్పంచ్, గ్రామశాక అధ్యక్షులు,ముఖ్య నాయకులు వారి గ్రామం యొక్క సమస్యలు అనగా ఎెఎె రోడ్డు, అంగన్వాడీ, స్ట్రీట్ లైట్స్ లాంటి మొదలగు సమస్యలను ఎంపీ గారి దృష్టికి తీసుకురాగా వారు తక్షణమే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించే విధంగా దిశా నిర్దేశం చేయడం తో పాటు మిగిలిన సమస్యల పరిష్కారానికి కూడా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది, దానికి వచ్చిన నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. మరియు ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. శ్రీనివాస్ ఆధ్వర్యంలో... భువనగిరి వీూ శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారిని, హైదరాబాదులో గల క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి ,ఈ సంవత్సరం అడ్మిషన్ లలో వచ్చిన గణనీయమైన పెరుగుదలను వివరించి, రాబోయే విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా కళాశాలలో అవసరమైన అదనపు వసతులకు సంబంధించి విన్నవించగా సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా ఆ ర్టి ఏ మెంబర్ చిలువేరు అభిగౌడ్, చిన్నా, కళాశాల అధ్యాపకులు అనగాని శ్రీనివాస్, చీటూరు నర్సింహులు పాల్గొన్నారు.





శక్తిసాయి నగర్ డివిజన్‌లోని చాణక్యపురి కాలనీ వాసుల అత్యవసర పిలుపు మేరకు గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో "బస్తీ బాట" కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కాలనీవాసులు ఎదుర్కొంటున్న డ్రైనేజ్ సమస్యలు, మంచినీటి సరఫరా ఇబ్బందులను పరిశీలించి, స్థానిక ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి మల్లాపూర్ కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శి ఉండం శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోయలకొండ రాజేష్, మైనారిటీ నాయకులు షేక్ అన్వర్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వంగవీటి రింకూ, ఆనంద్, కాంగ్రెస్ నాయకులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

చేనేత దుస్తుల కొనుగోలుకు ఓపెన్ టెండర్ నిర్ణయాన్ని రద్దు చేయాలని ఏడు రోజులుగా వరంగల్ గోపాలస్వామి గుడి బస్ స్టాప్ వద్ద చేనేత కార్మికులు చేస్తున్న నిరాహార దీక్షలను విరమించారు అడవి పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ గారు దీక్షా శిబిరాన్ని శు క్రవారం సందర్శించి ప్రస్తుతం నీలువలో ఉన్న స్టాక్ లో 30% అధిక కూలి ఇచ్చి కొంటామని స్పష్టమైన హామీ ఇవ్వడంతో కార్మికులు దీక్ష విరమించారు చేనేత కార్మికుల దీక్షను విరమింప చేసినందుకుకాంగ్రెస్ పార్టీ తరఫున శ్రీమతి కొండ సురేఖ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను.



# మంచినీటి సమస్యలు పరిష్కరించాలి -- మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్





బోడుప్పల్ సర్కిల్‌లోని అశోక్ నగర్‌లో కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ పర్యటించారు. లో ప్రెషర్ సమస్యపై హెచ్‌ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ చెంగిచర్ల మేనేజర్ యాదగిరితో చర్చించి, మంచినీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# హాలియామున్సిపాలిటీని పరిశు భ్రంగా ఉంచడమే లక్ష్యం:;

వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్ హాలియా మున్సిపాలిటీ పరిధిలో ఒకటో వార్డు నేషనల్



హైవే పై వర్షపు నీరు చేరడంతో వాహనదారులకు మరియు పాదచారులకు ఇబ్బంది కలగడం చూసి హాలియా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్ జీజదీ.తెప్పించి వెంటనే రాకపోకలను ఇబ్బంది లేకుండా పరిష్కరించెను మున్సిపాలిటీ సిబ్బందితో నీటిని తొలగించి రాకపోకలకు అంతరాయం లేకుండా చేయడం జరిగింది. స్థానిక ప్రజలు మరియు వాహనదారులు చేసిన పనికి అభినందనలు తెలియజేయడం జరిగింది అంతేకాకుండా మున్సిపాలిటీ పరిధిలో ఎవరు కూడా కరెంటు స్తంభాల దగ్గరకు వెళ్లి నిలబడకూడదని వైర్ల కింద ఉండకూడదని అన్నారు వర్షానికి ఎవరు అవసరానికి తప్ప బయటకి రాకూడదని తెలియజేశారు.

# డి.కె. శివకుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

న్యూఢిల్లీ, జూన్ 11:

నల్గొండ లోక్‌సభ సభ్యులు శ్రీ కుందూరు రఘువీర్ గురువారం న్యూఢిల్లీలో కర్ణాటక ముఖ్యమంత్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీ డి.కె. శివకుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దేశంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు, సమర్థవంతమైన పరిపాలన వంటి పలు అంశాలపై ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించారు. సమావేశం ఆత్మీయ వాతావరణంలో సాగింది. శ్రీ డి.కె. శివకుమార్ ప్రజా జీవితంలో చూపుతున్న నాయకత్వం, పార్టీ బలోపేతానికి చేస్తున్న కృషి, పరిపాలనా అనుభవం పట్ల శ్రీ కుందూరు రఘువీర్ అభినందనలు తెలిపారు.





# ప్రపంచానికి దిక్సూచిగా భారత్ ఫ్యూచర్ సిటీ




న్యూయార్క్, టోక్యో, సింగపూర్‌లతో పోటీ పడే ఫ్యూచర్ సిటీ.
2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం.
గ్రీన్ ఫార్మా, జీసీసీలు, ఐటీ రంగాలకు గ్లోబల్ హబ్‌గా ఫ్యూచర్ సిటీ.
ఎనిమిదేళ్లలో నిర్మాణం పూర్తి చేసి ప్రపంచ స్థాయి నగరంగా అభివృద్ధి..
మీ.
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్

# నీలాయిగూడెం గ్రామం లో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి పండుగ కార్యక్రమంలో పాల్గొన్న ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్

నాగార్జునసాగర్ నియోజకవర్గం

త్రిపురారం మండలం నీలాయిగూడెం గ్రామం లో రాగం చిన్న సైదులు యాదవ్ గారి ప్రత్యేక ఆహ్వానమేరకుశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి పండుగ కార్యక్రమంలో గ్రామ పెద్దలతో పాల్గొన్నా.ఖ ఫౌండేషన్ చైర్మన్,హైకోర్టు న్యాయవాది,కట్టెబోయిన అనిల్ కుమార్ గారు ఈ సందర్భంగా వారి ఆహ్వానమేరకు విచ్చేసినందుకు శాలువాతో ఆత్మీయంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో యువ నాయకులు సర్పంచ్ కాంటెస్టెడ్ కాండిడేట్ గడ్డం కోటయ్య యాదవ్, సీనియర్ నాయకులు రాసేకెపు నరసయ్య ముదిరాజ్,జెమ్మిశెట్టి వేణు,లక్ష్మీనారాయణ, గడ్డం నాగరాజు యాదవ్, రాగం భార్గవ్,వాసు, పెద్దబోయిన లింగరాజు యాదవ్, బిసి సంఘం నాయకులు గంగుల ఆంజనేయులు యాదవ్,గంగుల లింగస్వామి యాదవ్, గ్రామ పెద్దలు మరియు యువత తదితరులు పాల్గొన్నారు.







RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

# ఆట







# టీమిండియాపై నోరుపారేసుకున్న ఖుష్‌దిల్ షా

దాయాది జట్లు భారత్, పాక్ దేశాల మధ్య జరిగే క్రికెట్ సమరం కేవలం ఆట మాత్రమే కాదు.. అది కోట్ల మంది అభిమానుల భావోద్వేగాలతో ముడిపడి ఉన్న ఓ మహా సంగ్రామం. ఇలాంటి హై-వోల్టేజ్ మ్యాచ్‌ల గురించి ఏ చిన్న వివాదాస్పద కామెంట్ వచ్చినా అది క్షణాల్లో సంచలనంగా మారుతుంది. తాజాగా పాకిస్థాన్ ఆల్‌రౌండర్ ఖుష్‌దిల్ షా భారత్-పాక్ మ్యాచ్‌లపై చేసిన కొన్ని వివాదాస్పద కామెంట్లు క్రికెట్ ప్రపంచంలో కొత్త చర్చకు తెరలేపాయి. భారత్‌తో జరిగే మ్యాచ్‌లలో అంపైరింగ్ నిర్ణయాలతో పాటు చాలా విషయాలు భారత జట్టుకే అనుకూలంగా వెళ్తాయంటూ ఆయన సంచలన ఆరోపణలు చేశాడు.

# ఫ్రెంచ్ టైటిల్?ను ముద్దాడిన జ్వెరెవ్

## పురుషుల సింగిల్స్ ఫైనల్?లో విజయం

## ఫ్లావియో కోబోలీని మట్టికరిపించిన జ్వెరెవ్

జర్మనీకి టెన్నిస్ స్టార్ ఆటగాడు అలెగ్జాండర్ జ్వెరెవ్ ఎట్టకేలకు తొలి గ్రాండ్ స్లామ్ టైటిల్?ను ముద్దాడాడు. ఆదివారం ఫ్రాన్స్?లో జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్?లో జ్వెరెవ్ విజయం సాధించాడు. హోరాహోరీగా సాగిన ఈ ఫైనల్?లో జ్వెరెవ్? ఇటలీకి చెందిన ఫ్లావియో కోబోలీని 6-1, 4-6, 6-4, 6-7, 6-1 తేడాతో ఓడించి ఛాంపియన్‌గా నిలిచాడు. దీంతో జ్వెరెవ్ ఎమోషనల్? అయ్యాడు. విజయం అందుకున్న వెంటనే అతడు నేలపై పడుకొని కన్నీళ్లు కార్చాడు. ఒక్క టైటిల్?కే అంతలా ఎమోషనల్ అవ్వాల్సిన పని ఏముంది అని అనుకోవచ్చు! కానీ జ్వెరెవ్?కు ఇది సాధారణం విజయం కాదు. కెరీర్?లో ఎన్నో కష్టాలు ఎదుర్కొని ఈ విజయం సాధించాడు.మనమంతా గ్రౌండ్?లో చూస్తున్న జ్వెరెవ్ వేరు. అతడు ఒక అద్భుత ఆటగాడని అంతరికీ తెలుసు. కానీ, అతడు గత 25ఏళ్లుగా సుదీర్ఘ కాలంగా మధుమేహం వ్యాధితో బాధపడుతున్నాడని అనేక మందికి తెలియని విషయం. 4ఏళ్ల చిన్నతనంలోనే టైప్- 1 దయాబెటిస్ బారిన పడిన జ్వెరెవ్, 25 ఏళ్లుగా అనేక కఠిన సవాళ్లు ఎదుర్కొన్నాడు. ఎంతోమంది నిరుత్సాహపరిచినా కుంగుబాటుకు గురవ్వకుండా తల్లిదండ్రుల సాయంతో ముందడుగు వేశాడు. వ్యాధితో బాధపడుతున్నా వెనక్కి తగ్గకుండా పోరాడాడు. ఆరోగ్యాన్ని కాపాడుకుంటూనే కెరీర్?లో రాణించాడు.టెన్నిస్?లో కొనసాగాలంటే శారీరక శ్రమ చాలా అవసరం.

# ఫిఫా వరల్డ్ కప్ సంగ్రామం

ఎంత ఆదరణ కలిగిన క్రీడా సంబరం ఫీఫా ప్రపంచకప్ మరోసారి సరికొత్త రికార్డులతో మన ముందుకురాబోతోంది. 2026లో జరగబోయే ఈ టోర్నమెంట్ కేవలం ఒక ఆట మాత్రమే కాదు, ఫుట్‌బాల్ చరిత్రలోనే సరికొత్త అధ్యాయం. ఇప్పటి వరకు మనం చూసిన ప్రపంచ కప్‌ల కంటే ఇది భిన్నంగా, భారీగా ఉండబోతోంది. ప్రపంచకప్ ఎందుకు ప్రత్యకమైందో తెలుసుకోవాలంటే ముందుగా దాని పరిమాణాన్ని చూడాలి. గతంలో 32 జట్లు మాత్రమే టోర్నీలో పాల్గొనేవి. కానీ ఈసారి ఏకంగా 48 జట్లు ట్రోఫీ కోసం పోటీ పడబోతున్నాయి. జట్ల సంఖ్య పెరగడంతో మ్యాచ్‌ల సంఖ్య కూడా 104కు చేరుకుంది. ఇది ఫుట్‌బాల్ ప్రపంచంలో అతి పెద్ద, సుదీర్ఘమైన టోర్నమెంట్‌గా నిలవనుంది. సుమారు 39 రోజుల పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రీడాభిమానులను ఈ టోర్నీ ఉర్రూతలూగించనుంది. ఈ మెగా టోర్నీకి ఉత్తర అమెరికా ఖండంలోని మూడు దేశాలు కెనడా, మెక్సికో, యునైటెడ్ స్టేట్స్ సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. జూన్ 11న మెక్సికో సిటీలోని ప్రతిష్టాత్మకమైన మెక్సికో సిటీ స్టేడియంలో ఘనంగా ప్రారంభంకానుంది. ఆతిథ్య దేశం మెక్సికో తన సొంత గడ్డపై స్థానిక అభిమానుల కేరింత మధ్య తొలి మ్యాచ్ ఆడనుంది. జులై 19న న్యూయార్క్-న్యూజెర్సీ స్టేడియంలో ప్రపంచ విజేత ఎవరో తేలిపోనుంది. ఫుట్‌బాల్‌ను ప్రపంచవ్యాప్తంగా మరింత విస్తరించాలనే లక్ష్యంతో ఫిఫా జట్ల సంఖ్యను పెంచింది.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA



## రామాయణంలో భాగం కావడం
# అదృష్టం: కాజల్

సినీప్రియులందరి దృష్టి ప్రస్తుతం 'రామాయణ' మీదే ఉంది. బాలీవుడ్‌లో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా రూపొందుతోన్న ఈ సినిమాలో రణ్‌బీర్ కపూర్.. రాముడి పాత్రలో, సీతగా సాయి పల్లవి నటిస్తున్న సంగతి తెలిసిందే. నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తున్నారు. విలక్షణ నటుడు యశ్.. రావణుడిగా కనిపించనున్నారు. ఆయన సతీమణి మండోదరి పాత్రలో కాజల్ నటించనున్నట్లు ఎప్పటినుంచో వార్తలు వస్తున్నాయి. తాజాగా ఆమె ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించారు. ఓ అవార్డు వేడుకకు హాజరైన కాజల్ ఈ సినిమా గురించి మాట్లాడారు. తన కెరీర్లోనే ఇలాంటి బిగ్ ప్రాజెక్ట్ చేయడం మొదటిసారి అని అన్నారు. సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. భారీ స్థాయిలో 'రామాయణ' రానుంది. గతంతో నితేశ్ తివారీఈ చిత్రం గురించి మాట్లాడుతూ.. 5వేల సంవత్సరాలకు పైగా కోట్లాది హృదయాలను పాలిస్తున్న ఈ ఇతిహాసాన్ని తెర పైకి తీసుకురావడానికి దశాబ్దం నుంచి అన్వేషణ ప్రారంభించాం. మా చిత్రబృందం ఈ చిత్రం కోసం విశ్రాంతి తీసుకోకుండా పనిచేస్తూనే ఉంది. 2026 దీపావళికి మొదటి భాగం, 2027 దీపావళికి రెండో భాగాన్ని విడుదల చేయబోతున్నాం' అని అన్నారు. ఈ ఏడాది దీపావళికి మొదటి భాగం విడుదల కానుంది.

# బాలకృష్ణపై భోలా బాలయ్య గీతం విడుదల

పని చేసేవాళ్లని ప్రపంచం ఇష్టపడుతుంది. పని చేయడమన్నా, సమాజ సేవ అన్నా బాలకృష్ణకు ఎక్కడ లేని ఉత్సాహం వస్తుంది. ఆయన అభిమానులు ఆ విషయాన్నే స్ఫూర్తిగా తీసుకుని ముందడుగు వేస్తుండడం అభినందనీయం అన్నారు ప్రముఖ దర్శకుడు బోయపాటి శ్రీను. ఆయన ముఖ్య అతిథిగా ఆదివారం రాత్రి హైదరాబాద్‌లో భోళా బాలయ్య... పాట ఆవిష్కరణ వేడుక జరిగింది. అగ్ర కథానాయకుడు నందమూరి బాలకృష్ణ పుట్టినరోజుని పురస్కరించుకుని ఆయన వ్యక్తిత్వంపై రూపొందిన గీతమిది. పాట విడుదల అనంతరం బోయపాటి శ్రీను మాట్లాడుతూ 'తెరపై మంచి చేసే హీరోని చూసి వెళ్లిపోవడం కాదు. ఆయన చేసిన ఆ మంచిని స్ఫూర్తిగా తీసుకోవాలి. బాలకృష్ణ అభిమానులు ఆ దిశగానే సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. బాలకృష్ణ అంటే ఏమిటో నేను ఇప్పటికే సినిమాలతో చూపించా. ఆయన అభిమానులు ఏటా పుట్టినరోజు వేడుకని ఓ పండుగలా చేసుకుంటారు. భోళా బాలయ్య పాట చాలా బాగుంది' అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.బి.కె.హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకుడు అనంతపురం జగన్, గీత రచయిత దివాకర్ అమిలినేని, గాయకుడు కరీముల్లా, సంగీత దర్శకుడు ఈశ్వర్ దత్తు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి ప్రేమికుడు భారతీరాజా

## పల్లె అందాలకు చిత్రాల్లో పెద్దపీట

ప్రకృతిని ప్రేమించడం..అనుభవించడం..ఆస్వాదించడం..ఆనందించడం అందరికీ తెలుసు. కాన ఈప్రకృతి రమణీయకతను సెల్యూలాయిడ్‌పై చూపి ప్రేక్షకులను రంజిపం చేయడం కొందరికే తెలుసు. అందులో ముందుంటారు దర్శకలు భారతీరాజా. ఆయన తీసిన చిత్రలే అందుకు నిదర్శనం. భారతీయ సినీ ప్రపంచంలో గ్రామీణ జీవితానికి కొత్త భాషను నేర్పిన దర్శకుడు ఆయన పల్లె అందం, అక్కడి మనుషుల స్వచ్ఛమైన ప్రేమ, వారి అనుబంధాలు – ఆనందాలు, బాధలు – భావోద్వేగాలను ఎంతో సహజంగా వెండితెరపై ఆవిష్కరించడంలో ఆయన తరవాతే ఎవరైనా. ఆయన తెరకెక్కించిన ప్రతి సినిమా మట్టివాసనతో నిండిన ఓ జీవనరాగంలా అనిపిస్తుంది. ప్రేమను కవిత్వంగా, బంధాలను హృద్యంగా, ప్రకృతిని పాత్రగా మలిచిన ఆయన చిత్రాలు ప్రేక్షకుల మనసుల్లో చెరగని ముద్ర వేశాయి. భావోద్వేగాలకు దృశ్యరూపమిచ్చిన ఓ గొప్ప కథకుడుగా ఆయన చిత్రసీమలో నిలిచి పోయారు. భారతీరాజా భౌతికంగా దూరమయినా, ఆయన తీసిన మణిపూసల్లాంటి చిత్రాలు నిరంతరం మన మనసులను తడుతూనే ఉంటాయి. కన్నడ దర్శకుడు పుట్టణ్ణ కనగల్, పి.పుల్లయ్య వంటి దిగ్గజాల వద్ద సహాయ దర్శకుడిగా పనిచేసి సినిమాలో మెళకువలు నేర్చుకున్నారు. అలా ఆయన పరిశ్రమలోకి అడుగుపెట్టారు.భారతీరాజా తన సినిమాల్లో ఎక్కువగా పల్లెటూరి కథలనే చూపించేవారు. మట్టివాసనను వెండితెర పైకి తెచ్చిన దర్శకుడిగా ఆయనకు పేరుంది. హీరోయిన్లను మేకప్ లేకుండా స్వచ్ఛంగా చూపించేవారు. దీని వెనుక కారణాన్ని ఆయన ఓ సందర్భంలో తనదైన చతురతను జోడించి చెప్పారు. 'ప్రకృతికాంత' అందానికి ముగ్ధుడినయ్యా. అందుకే కెమెరా పట్టుకుని ఆ అందాన్ని వెతుక్కుంటా అంటూ పల్లెలపై తన ప్రేమను వ్యక్తపర్చారు. 1977లో వచ్చిన '16 వయతినిలే' (తెలుగులో 'పదహారేళ్ల వయసు' పేరుతో రీమేక్ అయ్యింది) సినిమాతో భారతీరాజా దర్శకుడిగా పరిచయమయ్యారు.



Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434